




భారత్


# ప్రతినిధి

తెలుగు దిన పత్రిక

సంపుటి: 3 సంచిక: 276 పేజీలు: 8 సంపాదకులు: రోళ్ళ రఘునాథ్ రెడ్డి ప్రచురణ: గుంటూరు గురువారం, 30 జూలై 2026 వెల: 2 రూ/- RNI No: APTEL/2023/88990

VOLUME: 3 ISSUE: 276 PAGES: 8 EDITOR: ROLLA RAGHUNATH REDDY PUBLISHED: GUNTUR THURSDAY, 30 JULY 2026 PRICE: 2 Rs/- BHARATH PRATHINIDHI

# తయారీ రంగంపై తైవాన్ ఆసక్తి



సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌తో ఆ దేశ కంపెనీల ప్రతినిధుల బృందం భేటీ

ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్ల తయారీలో భాగస్వామ్యంపై చర్చలు

పారిశ్రామిక విధానాలు వివరించిన సీఎం

**అమరావతి, 29 జూలై 2026, భారత్ ప్రతినిధి :** ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్లు సహా అధునాతన, సాంకేతిక రంగాల్లో పెట్టుబడులకు తైవాన్ కంపెనీలు ఆసక్తి చూపాయి. ఏపీతో భాగస్వామ్యాన్ని మరింత పెంచుకునే దిశగా ఆ దేశ పారిశ్రామిక ప్రతినిధుల బృందం సీఎం చంద్రబాబుతో చర్చలు జరిపింది. తైవాన్ కం పెనీలు, పరిశ్రమలకు చెందిన ఉన్నతస్థాయి ప్రతినిధుల బృందం బుధవారం సచివాలయంలో సీఎంను కలిసింది. తైవాన్‌కు చెందిన డెల్టా ఎలక్ట్రానిక్స్, బెన్ క్యూ, సీబీటీసీ బ్యాంక్, డైమెర్కో, మాస్టర్ హిల్, నాన్ పావోరెసిన్స్, ఎవర్ క్లియర్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్, షెంగ్ హుయ్ టెక్, టెక్ టాప్ ఇంజనీరింగ్, కేఎస్ టెర్మినల్స్, శాండ్‌సన్, జిలీ కనస్ట్రక్షన్స్ అండ్ ఇంజనీరింగ్, కపెల్లా స్టోర్స్ వంటి అంతర్జాతీయ స్థాయిసంస్థల ప్రతినిధులు వివిధ అంశాలపై చర్చలు జరిపారు. ప్రపంచ స్థాయి నైపుణ్య గ్రిడ్‌ను నిర్మిం చడంతో పాటు మాండరిన్ భాషలో శిక్షణ, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా సర్టిఫి?కేషన్, ఇంటర్న్‌షి?పలు, విద్యార్థి-ఫ్యాకల్టీ మార్పిడి కార్యక్రమాలు, సంయుక్త పరిశోధనలు, ఉద్యోగ-సన్నద్ధత కార్యక్రమాలపై కూడా చర్చలు జరిగాయి. తైవాన్-ఏపీ మధ్య ఈ సమావేశం మైలురాయిగా నిలుస్తుందని అభివర్ణిస్తున్నారు.



## ప్రజల భద్రత, వన్యప్రాణుల సంరక్షణకు సమాన ప్రాధాన్యం

మానవ, ఏనుగు సంఘర్షణలకు శాస్త్రీయ పరిష్కారంగా గుచ్చిమి ఎలిఫెంట్ క్యాంప్

ఆధునిక సాంకేతికతతో మన్యంలో అటవీ ఏనుగుల సమస్యకు పరిష్కారం

రైతుల పంటలు, ప్రజల ప్రాణాలకు రక్షణకు కీలక ముందడుగు

గుచ్చిమి కుంకీ ఏనుగుల శిబిరాన్ని వర్చువల్ గా ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి పవన్



అరుదైన వృక్ష జాతి మొక్కకు నామకరణం "క్రోటన్ ఉబ్బలమడుగెన్సిస్" అని పేరు పెట్టిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తూర్పు కనుమల్లోని ఉబ్బలమడుగు జలపాతం ప్రాంతంలో గుర్తించిన కొత్త వృక్ష జాతి



## యాంటీ పేపర్ లీక్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

వాడీవేడీ చర్చ అనంతరం మూజువాణి ఓటుతో ఆమోదం

విపక్షాల సవరణలను తిరస్కరించిన ప్రభుత్వం

పార్లమెంటరీ వ్యవహారాలపై రాహుల్‌కు అవగాహన లేదన్న జితేంద్ర సింగ్

బిల్లు ఆమోదంతో లోక్‌సభ నేటికి వాయిదా

2వ

వాడీవేడీ చర్చలు..విమర్శలు ప్రతివిమర్శలు, ఆక్షేపణల మధ్య పరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యాంటీ పేపర్ లీక్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. చర్చల అనంతరం బిల్లును మూజువాణి ఓటుతో సభ ఆమోదించింది. బిల్లులో మార్పులు చేయాలంటూ విపక్షాలు ప్రతిపాదించిన సవరణలను ప్రభుత్వం తిరస్కరించింది.

### వందేమాతరం బిల్లుకు రాజ్యసభ ఆమోదం

అధికార పార్టీ తీరుకు నిరసనగా విపక్షాల వాకౌట్


వందేమాతరాన్ని అవమానించినా, ఆలపిస్తుండగా ఆటంకం కలిగించినా నేరంగా పరిగణించేలా చట్టం చేయనున్నారు. వందేమాతరం బిల్లులో భాగంగా ది ప్రివెన్షన్ ఆఫ్ ఇన్సల్ట్స్ టు నేషనల్ ఆనర్-1971లో సవరణలు చేయాలని కేంద్రం ప్రతిపాదించింది.

## మంగినపూడి బీచ్ రోడ్డుకు అనుమతించండి

కేంద్రమంత్రి గడ్కరీని కోరిన మంత్రి కొల్లు రవీంద్ర



న్యూఢిల్లీ: బందరు పోర్టు నుంచి మంగినపూడి బీచ్ మీదుగా రోడ్డు నిర్మాణానికి అనుమతించాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర కోరారు. ఈ మేరకు ఆయన బుధవారం ఢిల్లీలో కేంద్రమంత్రిని కలిశారు. ఈ సమావేశంలో చర్చించిన విషయాల గురించి మీడియాకు మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. ఈ రోడ్డు నిర్మాణానికి రూ.150 కోట్ల బడ్జెట్‌ను ఆమోదించాలని మంత్రి సూచించారు. ప్రతిపాదిత రోడ్డు ప్రభుత్వ భూముల గుండా వెళ్తున్నందున భూసేకరణ సమస్య లేదని తెలిపారు. ఈ రోడ్డు పూర్తి అయితే జాతీయ, అంతర్జాతీయ వాణిజ్యానికి ప్రధాన ద్వారంగా మారుతుందని చెప్పుకొచ్చారు. పోర్ట్ ద్వారా ఎగుమతి, దిగుమతి, కంటైనర్ ట్రాఫిక్ ఊపందుకుంటుందని వెల్లడించారు. మచిలీపట్నం ప్రాంతంలో ఇండస్ట్రియల్ కారిడార్లు, లాజిస్టిక్స్ పార్కులు, క్లస్టర్‌లకు సానుకూలంగా మారుతుందని మంత్రి వివరించారు. మంగినపూడి బీచ్‌కు రోడ్డు సదుపాయం పెరిగితే పర్యాటకాభివృద్ధి జరుగుతుందని తెలిపారు. మచిలీపట్నం నుంచి బంటుమిల్లి వరకు 20 కిలోమీటర్ల రోడ్డుకు ఆమోదం తెలపాలని విన్నవించారు. ఈ రోడ్డు పూర్తయితే పోర్టు, పారిశ్రామిక, పర్యాటక, లాజిస్టిక్స్ అభివృద్ధికి ప్రయోజనమని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.



## తెలంగాణ ప్రాజెక్టులకు భారీ ఊరట

పర్యావరణ అనుముతులు చెల్లుబాటు

సుప్రీంకోర్టులో ఉపశమనం




## గణనీయంగా చెరకు విస్తీర్ణం పెంపు

ఉత్పాదక సామరథ్యం మెరుగు పర్చాలి

చక్కెర పరిశ్రమల పునరుద్ధరణ కమిటీతో సిఎస్ చర్చలు

2026?27 వ్యవసాయ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 19 వేల మంది రైతులు 26 వేల హెక్టార్లలో చెరకు సాగు చేస్తున్నట్లు తెలిపారు. చెరకు సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు, చక్కెర పరిశ్రమలకు అవసరమైన ముడి చెరకు లభ్యతను మెరుగుపరచేందుకు ఇతర రాష్టాల్లో అమలు చేస్తున్న ప్రోత్సాహకాలు, విధానాలను సమగ్రంగా అధ్యయనం చేసి నివేదికను తక్షణమే సమర్పించాలని అధికారులను ప్రధాన కార్యదర్శి






## వాయుగుండప్రభావంతో విస్తారంగా వర్షాలు

ఉత్తర తెలంగాణలో జోరు వానలతో పొంగుతున్న వాగులు

జలాశయాలు నిండి పోయి జలకళను సంతరించుకున్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ



## కాళేశ్వరంపై కెటిఆర్ మాటలు సిగ్గుచేటు

వారి హయాంలోనే కట్టడం..కూలడం చూశాం

దీనిపై ఇంకా సమర్థించుకోవడం సిగ్గుచేటు

ఎన్‌డీఎస్‌ఏ నివేదిక మేరకు చర్యలు తీసుకుంటున్నాం

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టీకరణ

## వాయుగుండప్రభావంతో విస్తారంగా వర్షాలు

హైదరాబాద్: తీవ్ర వాయుగుండం ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వాగులు, నదులు, చెరువులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. పంటలు నీటమునిగాయి. పలు చోట్ల వరద ఉద్ధృతికి రహదారులు కొట్టుకుపోయాయి. దీంతో వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. జలాశయాలు నిండి పోయి జలకళను సంతరించుకున్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఎడతెగకుండా కురుస్తున్న వర్షాలతో భూపాలపల్లి జిల్లా తడిసిముద్దవుతోంది. తీవ్ర వాయుగుండం ప్రభావంతో తెలంగాణలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఇవాళ, రేపు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. ముఖ్యంగా ఉత్తర, పశ్చిమ, ఈశాన్య తెలంగాణ జిల్లాలకు భారీ వర్ష సూచన ఉందని పేర్కొన్నారు. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసిన వాతావరణ శాఖ.. మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. హైదరాబాద్‌లో ఆకాశం మేఘావృతమైన వాతావరణంతో పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. హనుమకొండ, జె.భూపాలపల్లి, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, హైదరాబాద్, జనగాం, కామారెడ్డి, ఖమ్మం, కుమురం భీమ్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, మహబూబాబాద్, మంచిర్యాల, మెదక్, ములుగు, సంగారెడ్డి, సిద్దిపేట, సూర్యాపేట, వరంగల్, యాదాద్రి భువనగిరి జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

## కాళేశ్వరంపై కెటిఆర్ మాటలు సిగ్గుచేటు

న్యూఢిల్లీ:కాళేశ్వరం ప్రాజెక్టుపై కేటీఆర్ మాట్లాడటం సిగ్గుచేటని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి విమర్శించారు. నాణ్యత లోపాలతోనే కాళేశ్వరం కట్టారని అన్నారు. వారి హయాంలోనే కట్టడం, కూలడం రెండూ జరిగాయని అన్నారు. దీనిపై ఇంకా సమర్థించుకునే చర్యలు సిగ్గుచేటని అన్నారు. వారు సరిగా కట్టి ఉంటే ఈ సమస్య వచ్చేది కాదని మండిపడ్డారు. బ్యారేజీలో 2..3 టీఎంసీలు నిల్వ చేయమంటే 10 టీఎంసీలు ఎందుకు స్టోర్ చేశారని ప్రశ్నించారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రైతులకు నీళ్లు ఇచ్చేందుకు ఉన్న అన్ని అవకాశాలను ఉపయోగించుకుంటామని స్పష్టం చేశారు. ఎన్‌డీఎస్‌ఏ నివేదిక మేరకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిపుణుల సాయంతో వీలైనంత త్వరగా బ్యారేజీ మరమ్మతు పనులు పూర్తి చేస్తామన్నారు. కాళేశ్వరంపై అంతర్జాతీయ నిపుణులతో, ఎన్డీఎస్ఏ అధికారులతో చర్చిస్తున్నామని మంత్రి ఉత్తమ్ ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. మూడు బ్యారేజ్‌లను టెస్టింగ్ చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఐఐటీ బాంబే, ఆఫ్రో ఇండియాతో రిహబిలిటేషన్ డిజైన్స్ వర్క్ పూర్తి చేస్తామని వెల్లడించారు. వీలైనంత త్వరగా మరమ్మతులు చేపడతామని తెలిపారు. రైతులకు నీళ్లు ఇవ్వడానికి తాము అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని వివరించారు.కాళేశ్వరాన్ని కేసీఆర్ ప్రభుత్వం సరిగ్గా కడితే ఈ సమస్య వచ్చేది కాదని మంత్రి ఉత్తమ్ అన్నారు. కాళేశ్వరం కూలిపోవడానికి ప్రధాన కారణం నాసిరకం డిజైన్, నాసిరకం నిర్మాణమేనని వెల్లడించారు. మాజీ మంత్రి కేటీఆర్ కంటే తెలివైన మేధావులు తమకు సలహాలు ఇస్తున్నారని చెప్పారు. కాళేశ్వరంపై ఇప్పుడు బీఆర్ఎస్ నేతలు మాట్లాడటం సిగ్గుచేటని విమర్శించారు. తమకు ఎలాంటి రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు. గేట్లు ఎత్తిపెట్టి ఫ్రీ ఎ÷-లోగా ఉండాలనే విషయాన్ని ఎన్డీఎస్ఏ అధికారులు స్పష్టం చేశారని అన్నారు. కాపర్ డ్యాం కట్టాలా, వద్దా అని ఎన్డీఎస్ఏ అధికారుల సలహా ప్రకారమే నడుచుకుంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## తెలంగాణ ప్రాజెక్టులకు భారీ ఊరట

న్యూఢిల్లీ: తెలంగాణలోని పాలమూరు-రంగారెడ్డి, సీతమ్మ సాగర్, గౌరవెల్లి రిజర్వాయర్ వంటి కీలక సాగునీటి ప్రాజెక్టులకు సుప్రీంకోర్టు భారీ ఉపశమనం కల్పించింది. కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ 2021లో జారీ చేసిన ఆఫీస్ మెమోరాండంను సుప్రీంకోర్టు కొట్టివేసినా.. ఆ ఉత్తర్వు ఆధారంగా ఇప్పటికే మంజూరైన పర్యావరణ అనుమతులన్నీ పూర్తిగా చెల్లుబాటులోనే ఉంటాయని స్పష్టం చేసింది. ఈ తీర్పు భవిష్యత్తుకు మాత్రమే వర్తిస్తుందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. దీంతో తెలంగాణలో కొనసాగుతున్న ఈ కీలక సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలకు ఎలాంటి చట్టపరమైన ఆటంకం ఉండదని స్పష్టత వచ్చింది. అదే సమయంలో భవిష్యత్తులో చేపట్టే కొత్త ప్రాజెక్టులకు ముందస్తు పర్యావరణ అనుమతులు తప్పనిసరిగా ఉండాలని న్యాయస్థానం పేర్కొంది. కార్యనిర్వాహక ఉత్తర్వుల ద్వారా చట్టాలను భర్తీ చేయడం సాధ్యంకాదని వ్యాఖ్యానించిన ధర్మాసనం.. అత్యవసర పరిస్థితుల్లో మినహాయింపులు ఇవ్వాలంటే కేంద్రప్రభుత్వం చట్టబద్ధమైన నోటిఫికేషన్ జారీ చేయాల్సిందేనని సూచించింది. ఇప్పటికే పూర్తయిన లేదా నిర్మాణంలో ఉన్న కీలక ప్రాజెక్ట్ పనులకు ఎలాంటి అంతరాయం ఉండదని న్యాయస్థానం పేర్కొనడంతో తెలంగాణ ప్రభుత్వం, సాగునీటి ప్రాజెక్టులకు ఇది కీలక ఊరటనిచ్చిన తీర్పుగా భావిస్తున్నారు.

### గణనీయంగా చెరకు విస్తీర్ణం పెంపు

హైదరాబాద్: రాష్ట్రంలో చెరకు పంట విస్తీర్ణాన్ని గణనీయంగా పెంచడంతో పాటు చక్కెర పరిశ్రమల పునరుద్ధరణ, వాటి ఉత్పాదక సామర్థ్యాన్ని మరింత మెరుగుపరిచేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో షుగర్ పరిశ్రమల పునరుద్ధరణ, చెరకు పంట విస్తీర్ణం పెంపు కోసం ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ. నెం. 86 ప్రకారం ఏర్పాటు చేసిన కమిటీ సమావేశం గురువారం సచివాలయం లో ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య, చెరకు రైతు ప్రతినిధులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో మొత్తం 12 చక్కెర కర్మాగారాలు ఉండగా ప్రస్తుతం 7 కర్మాగారాలు మాత్రమే పనిచేస్తున్నాయని తెలిపారు. ప్రస్తుతం పనిచేస్తున్న పరిశ్రమలు పూర్తి సామర్థ్యంతో పనిచేయాలంటే ఏటా సుమారు 50 లక్షల మెట్రిక్ టన్నుల చెరకు అవసరమవుతుందని, ప్రస్తుతం రాష్ట్రంలో కేవలం 20 లక్షల మెట్రిక్ టన్నుల చెరకు మాత్రమే ఉత్పత్తి అవుతోందని వివరించారు. రి పంటతో పోలిస్తే చెరకు సాగుకు తక్కువ నీరు అవసరమవుతుందని, డ్రిప్ ఇరిగేషన్ వంటి ఆధునిక సాగు పద్ధతులను అవలంబిస్తే దిగుబడులు పెరగడంతో పాటు సాగు వ్యయం కూడా తగ్గుతుందని పేర్కొన్నారు. 2026?27 వ్యవసాయ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 19 వేల మంది రైతులు 26 వేల హెక్టార్లలో చెరకు సాగు చేస్తున్నట్లు తెలిపారు. చెరకు సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు, చక్కెర పరిశ్రమలకు అవసరమైన ముడి చెరకు లభ్యతను మెరుగుపరచేందుకు ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్న ప్రోత్సాహకాలు, విధానాలను సమగ్రంగా అధ్యయనం చేసి నివేదికను తక్షణమే సమర్పించాలని అధికారులను ప్రధాన కార్యదర్శి ఆదేశించారు.మావేశంలో రైతు ప్రతినిధులు మాట్లాడుతూ, చెరకు రైతులకు కూడా వరి రైతులకు అందిస్తున్న తరహాలో టన్నుకు రూ.500 ప్రోత్సాహకం అందించాలని కోరారు. చెరకు సాగులో అధిక పెట్టుబడి, వ్యవసాయ కూలీల కొరత రైతులకు ప్రధాన సవాళ్లుగా మారాయని వివరించారు.

# నేరచరిత్ర గొడ్డలి పార్టీ నేతది



అమరావతి: వ్యవస్థలు నిర్మాణం చేద్దామనే సంకల్పంతో ఎవరైనా రాజకీయాల్లోకి వస్తారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. కానీ వ్యవస్థల్ని నాశనం చేయటమే లక్ష్యంగా గొడ్డలి పార్టీ అధినేత ఉన్నారంటూ వైఎస్ జగన్‌పై ఆయన మండిపడ్డారు. బుధవారం వెలగపూడిలోని సచివాలయంలో అందుబాటులో ఉన్న పార్టీ నేతలతో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తాజా పరిణామాలపై వారు చర్చించారు. శ్రీకాకుళం జైలులో ఉన్న వైసీపీ నేత, మాజీ మంత్రి సిదిరి అప్పలరాజును గురువారం మాజీ సీఎం వైఎస్ జగన్ పరామర్శించనున్నారనే విషయాన్ని సీఎం దృష్టికి పార్టీ నేతలు తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో ఆయన స్పందించారు. వ్యవస్థల నిర్మాణం చేసే వాళ్లు చట్టాలను గౌరవిస్తూ వాటికి లోబడి నడుచుకుంటారని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కానీ గొడ్డలి పార్టీ నేతలకు చట్టాలంటే గౌరవం లేదన్నారు. గొర్రెల కాపరి చనిపోతే సాక్ష్యాలు తారుమారు చేసి ఇంకొకరి జీవితాన్ని బలి చేద్దామనుకున్న వారిని పరామర్శించడం ద్వారా సమాజానికి ఏం మెసేజ్ ఇస్తారంటూ వైసీపీ అధినేత తీరును ఎండగట్టారు. గతంలో కారు చక్రాల కింద వ్యక్తి నలిగిపోతే కనీసం అతడిని ఆసుపత్రికి తీసుకెళ్దామనే మానవత్వం కూడా గొడ్డలి పార్టీ అధినేతకు లేదని అన్నారు. పుట్టిన రోజులకు గొడ్డళ్లతో జంతు బలులు చేసి రాక్షసానందం పొందే హింసా ప్రవృత్తి ఆ పార్టీదని ఆయన అభివర్ణించారు. నేరాల నియంత్రణకు 2014-19 మధ్య రాష్ట్రవ్యాప్తంగా 15 వేల సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. అయితే 2019-24 మధ్య వాటికి మెయింటైనెన్స్ లేకపోవడంతో అవి నిర్వీర్యం అయ్యాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం కొలువుదీరిన వెంటనే.. వాటన్నింటినీ పునరుద్ధరించటంతో నేరస్తుల్ని సాక్ష్యాలతో సహా పట్టుకోగలుగుతున్నామని వివరించారు. రోడ్డు ప్రమాదంలో పాస్టర్ ప్రవీణ్ చనిపోతే.. దానిని హత్యగా చిత్రీకరించి రాజకీయంగా ప్రభుత్వంపై బురద చల్లాలని చూశారని వైసీపీ నేతల తీరును ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. సీసీ టీవీ ఆధారాలు అన్నీ బయటపెట్టే సరికి తోక

ముడిచారంటూ ఆ పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నేర ప్రవృత్తి కలిగిన వారు తాము నేరం చేసి.. దానిని ఎదుటి వారిపై రుద్దాలని చూస్తారని వ్యాఖ్యానించారు. ఆలాంటి వారంతా గొడ్డలి పార్టీలోనే ఉన్నారని పేర్కొన్నారు. గంజాయి బ్యాచ్‌లను వెంటేసుకుని నేరస్తుల్ని పరామర్శించటమే పనిగా గొడ్డలి పార్టీ అధినేత వైఎస్ జగన్ చేస్తున్నారని చంద్రబాబు విమర్శించారు. నేరప్రవృత్తి కలిగిన వారు తాము నేరం చేసి ఎదుటివారిపై రుద్దాలని చూస్తారు. అలాంటి వారంతా గొడ్డలి పార్టీలోనే ఉన్నారు. గంజాయి బ్యాచ్‌లను వెంటేసుకుని నేరస్థుల్ని పరామర్శించడమే గొడ్డలి పార్టీ పనిగా పెట్టుకుంది' అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

# రైతులను ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



అమరావతి: మిత్రపక్షంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. అధికారంలో ఉన్నా.. రాజకీయ నాయకుడిగా రైతుల శ్రేయస్సు కోరుకోవడం ప్రధాన లక్షణమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. రైతులకు మేలు చేసే సహేతుకమైన, నిర్మాణాత్మకమైన సలహాలను ఏ రాజకీయ పార్టీ నుంచి వచ్చినా ప్రభుత్వం తప్పకుండా స్వాగతిస్తుందని తెలిపారు. అయితే ప్రభుత్వం రైతుల సమస్యలపై సక్రమంగా స్పందిస్తూ, వారికి అండగా నిలుస్తున్న సమయంలో నెగిటివ్ స్టేట్‌మెంట్లతో రైతులను మరింత ఇబ్బందుల్లోకి నెట్టడం సరికాదని హితవు పలికారు.పొగాకు రైతులను గతంలోనూ.. ఇప్పుడూ.. సక్రమంగా ఆదుకున్నది తెదేపా, కూటమి ప్రభుత్వాలేనని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. 2014-15లో తొలిసారిగా ఎఫ్‌సీవీ పొగాకు ధరలు పడిపోయినప్పుడు కేజీకి రూ.20 చొప్పున ఆర్థిక సాయం అందించి రైతులను ఆదుకున్నామని గుర్తు చేశారు. అయితే వైసీపీ ప్రభుత్వ హయాంలో కేవలం 11 మిలియన్ కేజీల పొగాకు మాత్రమే కొనుగోలు చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. రైతులు ఇబ్బందుల్లో ఉన్నారని గుర్తించి గతంలో హెచ్‌డీ బర్లీ పొగాకును 25 మిలియన్ కేజీల మేర రూ.270 కోట్లతో కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచామని మంత్రి తెలిపారు. రైతు కష్టాల్లో ఉన్నప్పుడు ప్రభుత్వం బాధ్యతగా స్పందించాలన్నదే తమ విధానమని స్పష్టం చేశారు.ప్రస్తుతం అంతర్జాతీయ యుద్ధ పరిస్థితులు, బ్రెజిల్, టాంజానియా వంటి దేశాల నుంచి తక్కువ ధరలకు పొగాకు అందుబాటులో ఉండటం, అంతర్జాతీయ మార్కెట్‌లో నెలకొన్న పరిస్థితుల కారణంగా ఎఫ్‌సీవీ పొగాకు రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అచ్చెన్నాయుడు వివరించారు. ఈ పరిస్థితుల్లో రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ఒకవైపు కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని, మరోవైపు పొగాకు వ్యాపారులు, కంపెనీలపై ఒత్తిడి తీసుకొచ్చి రైతుల నుంచి కొనుగోళ్లు జరిగేలా చర్యలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. రైతులకు ఆర్థిక సాయం అందించేందుకు కూడా ప్రభుత్వం చేసిన ప్రయత్నం సఫలీకృతమైందని చెప్పారు.ఎన్ని ఆర్థికపరమైన ఒత్తిళ్లు, ఇబ్బందులు ఉన్నప్పటికీ కేంద్రాన్ని ఒప్పించి.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పొగాకు రైతులకు కేజీకి రూ.20 చొప్పున సాయం అందించేలా చర్యలు చేపట్టాం. 94 మిలియన్ కేజీల పొగాకు కొనుగోలుకు రూ.188 కోట్లు ఖర్చు చేసేందుకు సిద్ధం చేశాం. అతి కొద్ది రోజుల్లోనే ఈ ప్రక్రియను అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. ఎఫ్‌సీవీ పొగాకు రైతుల సమస్యల పరిష్కారానికి టొబాకో బోర్డు, కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం సమన్వయంతో పనిచేస్తున్నాయని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిరోజూ రైతుల సమస్యలను సమీక్షిస్తూ, ప్రత్యేకంగా దృష్టి సారించి తగిన ఆదేశాలు ఇస్తున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి నిరంతర పర్యవేక్షణ, కేంద్రంతో రాష్ట్ర ప్రభుత్వం జరిపిన సంప్రదింపుల ఫలితంగానే రైతులకు రూ.188 కోట్ల సాయం అందించే స్థాయికి చేరుకున్నామని స్పష్టం చేశారు. రైతులను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం ఇన్ని చర్యలు తీసుకుంటుంటే జగన్‌మోహన్ రెడ్డికి ఇవేవీ కనిపించడం లేదా? అని మంత్రి ప్రశ్నించారు. నెగిటివ్ స్టేట్‌మెంట్ల ద్వారా మార్కెట్‌ను ప్రభావితం చేసి, రైతుల్లో ఆందోళన పెంచేలా వ్యవహరించడం వల్ల రైతులకే నష్టం జరుగుతుందని అన్నారు. తన వ్యాఖ్యల వల్ల రైతులు మరింత డిస్ట్రెస్‌లోకి వెళ్లే ప్రమాదం ఉందని, కనీసం ఆ విషయమైనా జగన్‌మోహన్ రెడ్డి ఆలోచించాలని సూచించారు.రైతులకు మంచి చేసే నిర్మాణాత్మక సలహాలు ఇవ్వాలని, అంతే తప్ప రైతులను మరింత ముంచేలా నెగిటివ్ వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు హితవు పలికారు. జగన్‌మోహన్ రెడ్డి రైతులకు మంచి చేసే పని చేయాలి.. రైతులను మరింత నష్టాల్లోకి నెట్టేలా చేసే వ్యాఖ్యలకు స్వస్తి పలకాలి అని మంత్రి సూచించారు.

# ప్రజల భద్రత, వన్యప్రాణుల సంరక్షణకు సమాన ప్రాధాన్యం

అమరావతి: ప్రకృతి మనకు చెందినది కాదు... మనమే ప్రకృతికి చెందినవాళ్లం. అందుకే ప్రకృతితో సామరస్యంగా జీవించాలి. అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ మధ్య సమతుల్యత ఉన్నప్పుడే స్థిరమైన ప్రగతి సాధ్యమవుతుంది. ప్రజల భద్రతతోపాటు వన్యప్రాణుల సంరక్షణపైనా ప్రభుత్వానికి బాధ్యత ఉంది. అదే దృక్పథంతో మానవ, ఏనుగు సంఘర్షణలను తగ్గించడానికి గుచ్చిమి ఎలిఫెంట్ క్యాంప్‌ను ఏర్పాటు చేశామ'ని ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లా సీతానగరం మండలం గుచ్చిమిలో ఏర్పాటు చేసిన కుంకీ ఏనుగుల శిబిరాన్ని పవన్ కళ్యాణ్ బుధవారం వర్చువల్ గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంఛార్జ్ మంత్రి వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పాల్గొన్నారు.

అడవి ఏనుగుల సంచారాన్ని సమర్థవంతంగా నియంత్రించడం, ప్రజల ప్రాణాలు, రైతుల పంటలను రక్షించడం, దశాబ్దాల నుంచి ఉన్న మానవ?ఏనుగు సంఘర్షణను నివారించడమే లక్ష్యంగా ఈ శిబిరం పని చేయనుంది. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "అటవీ ప్రాంతం నుంచి ఏనుగులు గ్రామాల్లోకి ప్రవేశించడం, రైతుల పంటలను ధ్వంసం చేయడం, ప్రజలు రాత్రివేళ భయాందోళనల మధ్య జీవించడం వంటి సమస్యలు పార్వతీపురం మన్యం జిల్లాలో చాలా కాలంగా కొనసాగుతున్నాయి. ఉత్తరాంధ్రలో పర్యటిస్తున్నప్పుడు పాలకొండ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ, కొంత మంది స్థానిక ప్రజలు సమస్యను నా దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం ప్రభుత్వ బాధ్యతగా భావించి గుచ్చిమి ఎలిఫెంట్ హోల్డింగ్ ఏరియాను ఏర్పాటు చేశాం. ఉత్తరాంధ్రలో మానవ, ఏనుగు సంఘర్షణల నివారణలో ఈ కేంద్రం ఒక కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుంది.

గతంలో పలమనేరు ప్రాంతంలో చేపట్టిన క్లిష్టమైన ఆపరేషన్లలో కుంకీ ఏనుగులు జయంత్, అభిమన్యుతో పాటు అటవీ శాఖ అధికారులు, సిబ్బంది సమన్వయంతో సమర్థంగా పని చేశారు. ఆధునిక సాంకేతికతను వినియోగించడం ద్వారా మానవ?ఏనుగు సంఘర్షణల కారణంగా సంభవించే మరణాలను 70 శాతానికి పైగా తగ్గించడంతోపాటు, పంట నష్టాలను కూడా గణనీయంగా తగ్గించగలిగారు. అదే విజయాన్ని ఇప్పుడు పార్వతీపురం మన్యం జిల్లాలో కూడా సాధించాలన్నదే ప్రభుత్వ సంకల్పం. మనుషులు, ఏనుగులు మధ్య సామరస్య సహజీవనానికి వేదికగా ఈ గుచ్చిమి ఏనుగుల క్యాంప్ నిలవాలనే ఆశతో దీనిని ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అంకితం చేస్తున్నాను. కర్ణాటక ప్రజలు, ప్రభుత్వానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలుపార్వతీపురం జిల్లాలో ఈ రోజు మనం ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామంటే దానికి ప్రధాన కారణం కర్ణాటక ప్రభుత్వం, అక్కడి ప్రజలు అందించిన సహకారం. మన విజ్ఞప్తిని గౌరవించి, ఎంతో ఆప్యాయతతో నాలుగు కుంకీ ఏనుగులను మన రాష్ట్రానికి పంపించడం వారి గొప్ప మనసుకు, స్నేహభావానికి నిదర్శనం. ఏనుగులను ఇవ్వడం అనేది సంపద ఇచ్చినట్లు అక్కడ ప్రజలు భావిస్తారు. అయినా తెలుగు ప్రజల రక్షణ కోసం ప్రేమతో కుంకీ ఏనుగులను మన రాష్ట్రానికి పంపించిన కర్ణాటక ప్రభుత్వం, ప్రజలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఈ సందర్భంగా కర్ణాటక ముఖ్యమంత్రి డి కె శివకుమార్ కి, మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకి, అప్పటి అటవీశాఖ మంత్రి, ప్రస్తుత పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రే కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. వారి సహకారం, స్నేహభావం రెండు రాష్ట్రాల మధ్య ఉన్న అనుబంధాన్ని మరింత పెంచాయి" అన్నారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం శాసనసభ్యులు బోనెల విజయ్ చంద్ర, పాలకొండ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ, శాసన సభ విప్ తోయక జగదీశ్వరి, అటవీ పర్యావరణశాఖల ముఖ్యకార్యదర్శి కాంతిలాల్ దండే, పీసీసీఎఫ్ పి.వి.చలపతిరావు, అటవీశాఖ సలహాదారు మల్లికార్జునరావు, సీసీఎఫ్ వైల్డ్ లైఫ్ ఎస్. నాగేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ నందిని సలారియా, విశాఖపట్నం చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ఐ.కె.వి.రాజు, పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఎన్. ప్రభాకర రెడ్డి, పార్వతీపురం మన్యం జిల్లా అటవీ అధికారి ప్రసూన పాల్గొన్నారు.

**అరుదైన వృక్ష జాతి మొక్కకు నామకరణం**

**"క్రోటన్ ఉబ్బలమడుగెన్సిస్" అని పేరు పెట్టిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**

**తూర్పు కనుమల్లోని ఉబ్బలమడుగు జలపాతం ప్రాంతంలో గుర్తించిన కొత్త వృక్ష జాతి**

అమరావతి: తిరుపతి జిల్లా పరిధిలోని తూర్పు కనుమల్లో కొత్తగా గుర్తించిన అరుదైన వృక్ష జాతికి చెందిన మొక్కకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ నామకరణం చేశారు. యూఫోర్బియేసీ కుటుంబానికి చెందిన ఈ కొత్త జాతికి "క్రోటన్ ఉబ్బలమడుగెన్సిస్"

అని పేరు పెట్టారు. ఉబ్బలమడుగు జలపాతానికి సమీపంలోని కంబకం కొండల ప్రాంతం ఈ మొక్కకు సహజ ఆవాసంగా ఉండటంతో, ఆ ప్రాంత పర్యావరణ ప్రాధాన్యాన్ని ప్రతిబింబించేలా ఈ పేరును ఖరారు చేశారు. అద్భుతమైన సుగంధ పరిమళాలను వెదజల్లే ఆకులు కలిగిన ఈ మొక్క ప్రత్యేకతలు పవన్ కళ్యాణ్ ని ఆకట్టుకున్నాయి. ప్రధాన అటవీ సంరక్షణాధికారి పి.వి. చలపతిరావు తన పరిశోధనా సహచరులతో కలిసి తూర్పు కనుమల్లో నిర్వహించిన విస్తృత వృక్షశాస్త్ర పరిశోధనల సందర్భంగా ఈ కొత్త జాతి మొక్కను గుర్తించారు. శాస్త్రీయ పరిశీలనల్లో, సమీప సంబంధిత జాతి అయిన క్రోటన్ అరోమాటికస్ తో పోలిస్తే ఈ మొక్క ప్రత్యేకమైన నిర్మాణం, పునరుత్పత్తి లక్షణాలను కలిగి ఉన్నట్లు నిర్ధారించారు. ఈ ఆవిష్కరణ తూర్పు కనుమల అపార జీవ వైవిధ్య సంపదను ప్రతిబింబించడమే కాకుండా, ఆ ప్రాంతంలో మరింత లోతైన శాస్త్రీయ పరిశోధనల ఆవశ్యకతను చాటింది. అత్యంత పరిమిత ప్రాంతంలో మాత్రమే కనిపించడం, సహజ ఆవాసాలపై పెరుగుతున్న ముప్పు క్రోటన్ ఉబ్బలమడుగెన్సిస్ జాతిని అంతరించిపోయే ప్రమాదంలో ఉన్న జాతిగా పరిశోధకులు గుర్తించారు. ఈ శాస్త్రీయ ఆవిష్కరణలు జీవ వైవిధ్యం, పర్యావరణ పరిరక్షణ, రాష్ట్ర సహజ వారసత్వ సంపద సంరక్షణ పట్ల కూటమి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోంది.

# యాంటీ పేపర్ లీక్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం



న్యూఢిల్లీ: పశ్నపత్రాల లీకేజీ, పరీక్షల్లో అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునేలా ఈ బిల్లులో నిబంధనలు పొందుపరిచారు. దేశవ్యాప్తంగా పోటీ పరీక్షల నిర్వహణలో పారదర్శకత పెంచడం, అభ్యర్థుల ప్రయోజనాల ను కాపాడడమే బిల్లు లక్ష్యమని ప్రభుత్వం తెలిపింది. ఈ యాంటీ పేపర్ లీక్ బిల్లు ఆమోదం అనంతరం లోక్‌సభ సమావేశాలను స్పీకర్ ఓం బిర్లా గురువారానికి వాయిదా వేశారు. కాగా పేపర్ లీక్ కేసుల్లో దోషులకు పదేళ్ల వరకు జైలు శిక్ష, రూ.10 కోట్ల వరకు జరిమానా విధించేలా ఈ బిల్లును రూపొందించారు. ఇదివరకు 3-5 ఏళ్ల జైలు శిక్ష, రూ.10లక్షల వరకు జరిమానా ఉండేది. అదే వ్యవస్థీకృత నేరాల్లో అయితే 5-10 ఏళ్ల జైలు శిక్ష, రూ.కోటి వరకు జరిమానా ఉంది. విపక్షాలు పలు సవరణలు కోరినప్పటికీ.. అవి వీగిపోయాయి. పేపర్ లీక్‌లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇందుకు సంబంధించి బిల్లులో నిబంధనలు రూపొందించామని తెలిపింది. ఈ బిల్లుపై చర్చలో భాగంగా ఆయా పార్టీల సభ్యులు మాట్లాడిన అనంతరం.. చివరగా కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పార్లమెంటరీ వ్యవహారాలపై రాహుల్‌కు అవగాహన లేదని, ప్రభుత్వం ఎలా నడుస్తుందో ఆయనకు తెలియదని మండిపడ్డారు. 2024లో యాంటీ పేపర్ లీక్ చట్టం అమల్లోకి వచ్చినప్పటి నుంచి 52 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని పేర్కొన్నారు. నీట్ పేపర్ లీకైన వెంటనే ప్రభుత్వం వేగంగా స్పందించిందని, అనుభవాల నుంచి నేర్చుకునేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందనడానికి పేపర్ లీక్ నిరోధక సవరణ బిల్లు నిదర్శనమన్నారు. యాంటీ-పేపర్ లీక్ బిల్లుపై లోక్‌సభలో చర్చ జరగకుండా ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఆరోపించారు. చర్చ మధ్యలో సంబంధం లేని అంశాలను ప్రస్తావిస్తూ.. అసలు విషయం నుంచి దృష్టిని మళ్లించడానికి ప్రయత్నిస్తున్నార న్నారు. విద్యార్థుల సంక్షేమం, భద్రత కోసమే ఈ బిల్లు తీసుకువచ్చినట్లు తెలిపారు. పరీక్షా విధానంపై ఏమైనా సూచనలు ఉంటే ఇవ్వాలని ప్రతిపక్షాలను కోరారు. సభలో మాట్లాడేటప్పుడు సభ్యతతో కూడిన భాషను ఉపయోగించాలని సూచించారు. రాహుల్, ప్రియాంక, అఖిలేశ్, గొగోయ్ తదితరులు బిల్లుపై మాట్లాడారు.

**వందేమాతరం బిల్లుకు రాజ్యసభ ఆమోదం**

**అధికార పార్టీ తీరుకు నిరసనగా విపక్షాల వాకౌట్**

న్యూఢిల్లీ: జాతీయ గేయం వందేమాతరంపై బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందింది. ఈ బిల్లును కేంద్ర మంత్రి నిత్యానంద రాయ్ ఈ నెల 24న ప్రవేశపెట్టారు. వందేమాతరాన్ని అవమానించినా, ఆలపిస్తుండగా ఆటంకం కలిగించినా నేరంగా పరిగణించేలా చట్టం చేయనున్నారు. వందేమాతరం బిల్లులో భాగంగా ది ప్రివెన్షన్ ఆఫ్ ఇన్సల్ట్స్ టు నేషనల్ ఆనర్-1971లో సవరణలు చేయాలని కేంద్రం ప్రతిపాదించింది. ప్రస్తుతం జాతీయ గీతమైన జనగణమనకు ఉన్న చట్టపరమైన రక్షణను వందేమాతరానికీ వర్తింపజేయడమే ఈ బిల్లు ప్రధాన ఉద్దేశం. బిల్లుపై సభలో చర్చ ప్రారంభం కాగానే ప్రతిపక్ష నేతలు భారీ ఎత్తున నినాదాలు చేశారు. ఇటీవల దిల్లీలో విద్యార్థులపై పోలీసులు బలప్రయోగం చేశారని... దీనిపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా సభకు వచ్చి వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. చర్చలో పాల్గొనాలని సభ్యులను డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ పదే పదే కోరినప్పటికీ ఆందోళనలు విరమించలేదు. కేంద్ర సహాయ మంత్రి రాందాస్ అథవాలె బిల్లుపై మాట్లాడుతున్న సమయంలో ప్రతిపక్ష సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. వందేమాతరాన్ని అవమానించడాన్ని నేరంగా పరిగణించి, దోషులకు గరిష్ఠంగా మూడేళ్ల జైలు శిక్ష విధించేలా ఈ బిల్లులో నిబంధనలు రూపొందించారు.

## వైభవంగా అంబర్ పేట మహంకాళి బోనాలు

### ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేయండి

### ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు

హైదరాబాద్: అంబర్‌పేట్ మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాల ఏర్పాట్లపై ప్రభుత్వ సలహాదారు వి. హనుమంత రావు బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆగస్టు 9న అంబర్ పేట్ మహంకాళి ఆలయంలో అమ్మవారి బోనాలు జరగనున్నందున ప్రభుత్వ యంత్రాంగం ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా జిహెచ్ఎంసి, ట్రాన్స్ కో, పోలీస్, జలమండలి, వైద్యారోగ్యశాఖ, కల్చరల్ డిపార్ట్ మెంట్ లు సమన్వయంతో విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ బోనాలకు అధికసంఖ్యలో భక్తులు పాల్గొంటున్నందున వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ బోనాల ఉత్సవాలను తెలంగాణ ప్రజలు అత్యంత వైభవోపేతంగా జరుపుకుంటారని, తెలంగాణ సంస్కృతిలో బోనాల పండుగకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఈ ఏడాది ఆషాఢ జాతర ఉత్సవాలు జూలై 16 నుంచి ఆగస్టు 13 వరకు జరుగుతున్నాయని అన్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల పరిధిలోని దేవాలయాల్లో నిర్వహించే బోనాల ఉత్సవాలకు సౌకర్యాల కల్పనలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఉత్సవాల సందర్భంగా నిర్వహించే ఘటోత్సవాలు, బోనాల సమర్పణ, సాక సమర్పణ, తొ÷-టటెల ఊరేగింపులు, పోతురాజుల వీరంగాలు, రంగం కార్యక్రమాలు, గావుపట్టడం, సాగనంపు వంటి సంప్రదాయ కార్యక్రమాలు తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబిస్తాయన్నారు. ఆలయాల మౌలిక వసతుల మెరుగుదల, భక్తులకు సౌకర్యాల కల్పన, విద్యుత్ దీపాలంకరణలు, పుష్పాలంకరణలు, సీసీ కెమెరాలు, క్యూలైన్లు, తాగునీటి సదుపాయాలు, పారిశుద్ధ్య నిర్వహణ, వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యంగా భారీ రద్దీ ఉండే దేవాలయాల వద్ద ప్రత్యేక ట్రాఫిక్ ప్రణాళికలు, అదనపు బస్సులు, వైద్య బృందాలు, భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. వృద్ధుల కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవాదాయశాఖ పై, దేవాలయాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధతో ప్రభుత్వం రూ.20 కోట్ల నిధులను కేటాయించినందుకు సీఎంకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో శాసనమండలి సభ్యులు బల్మూర్ వెంకట్, బిసి సంక్షేమశాఖ కమిషనర్ బాలమాయదేవి, ఎస్ పిడిసిఎల్ ఎం.డి.జితేష్ వి.పాటిల్,సమాచార,పౌర సంబంధాలశాఖ అడిషనల్ డైరెక్టర్ డి.ఎస్. జగన్, జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్,
వాటర్ వర్క్స్ జిఎం, ఆర్ టిసి ఇడి, ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్, ఆలయ కమిటీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

భారత్ ప్రతినిధి
తెలుగు దిన పత్రిక

గుంటూరు వార్తలు
గురువారం, 30 జూలై 2026



# ఓటర్ల జాబితా తయారీ పకడ్బందీగా చేపట్టాలి : జిల్లా కలెక్టర్

**గుంటూరు, 29 జూలై 2026, భారత్ ప్రతినిధి :** పట్టభద్రులు, ఉపాధ్యాయులు, స్థానిక సంస్థల నియోజకవర్గాలకు సంబంధించి ఓటర్ల జాబితాల తయారీ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి యం.సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. ఓటర్ల జాబితాల తయారీ ప్రక్రియకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు రాజేష్ కుమార్ సింగ్, రోహిత్ కుమార్, స్వతంత్ర కుమార్ మీనా, మల్లికార్జున్‌రెడ్డిలతో కలసి గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల ఈఆర్ఓల సమావేశాన్ని జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా నియోజకవర్గాల ఓటర్ల జాబితాల తయారీకి సంబంధించిన నిబంధనలు, అర్హతలు, దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, అభ్యంతరాల పరిష్కారం తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సాయికాంత్ వర్మ మాట్లాడుతూ, పట్టభద్రులు, ఉపాధ్యాయులు, స్థానిక సంస్థల నియోజకవర్గాల ఓటర్ల జాబితాల తయారీలో ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు, దరఖాస్తులను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. పట్టభద్రులు, ఉపాధ్యాయుల నియోజకవర్గాలకు సంబంధించి ఓటర్లుగా నమోదు చేసుకునే వారి అర్హతను సంబంధిత ధ్రువపత్రాల ఆధారంగా పరిశీలించాలని, ఎలాంటి సందేహాలకు తావులేకుండా ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. స్థానిక సంస్థల నియోజకవర్గాలకు సంబంధించిన ఓటర్ల జాబితా తయారీలో కూడా ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరించి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఓటర్ల జాబితా తయారీ ప్రక్రియలో భాగంగా దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, ముసాయిదా జాబితా ప్రచురణ, అభ్యంతరాలు మరియు క్లెయిమ్‌ల స్వీకరణ, తుది ఓటర్ల జాబితా ప్రచురణ వంటి ప్రతి దశను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. సంబంధిత అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని, ఎన్నికల సంఘం సూచనలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈసమావేశంలో డిఆర్ఓ ఖాజా వలి, జెడ్పి సిఈఓ జ్యోతి బసు, డిపిఓ సాయి కుమార్, ఈఆర్ఓలు, జిల్లా ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వారం రోజుల్లో డ్రైన్ ల పూడికతీత పూర్తి చెయ్యాలి : జిఎంసి కమిషనర్



**గుంటూరు, 29 జూలై 2026, భారత్ ప్రతినిధి :** గుంటూరు నగర పాలక సంస్థ పరిధిలో మేజర్, మీడియం డ్రైన్లలో రెండో విడత పూడికతీత పనులను వారం రోజుల్లో పూర్తి చేయాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం నగరపాలక సంస్థలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఇంజనీరింగ్ అధికారులు మరియు సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు.

**ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ,** ఈ ఏడాది పూడికతీత కాంట్రాక్ట్ నిర్వహణ 90 రోజులు పాటు సదరు కాంట్రాక్టర్ దే భాధ్యత ఉండేలా నిబందనలు పొందుపరిచినందున వారితోనే రెండో విడత పూడికతీత పనులను వెంటనే చేపట్టాలని స్పష్టం చేశారు. పూడికతీత పనులను ప్రతి పాయింట్ లో ఏఈలు, ఎమినిటి కార్యదర్శులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని, లోపాలు గుర్తిస్తే సంబంధిత అధికారులు భాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. అలాగే కీలకమైన రోడ్ విస్తరణ, అభివృద్ధి పనుల్లో పట్టణ ప్రణాళిక అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రస్తుతం అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పునఃప్రారంభించి, పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాటర్ మీటర్ రీడింగ్స్ పై ప్రతి ఒక్కరూ దృష్టి సారించి, ప్రతి నెల 3వ వారం రీడింగ్స్ తీయాల్సిందేనని స్పష్టం చేశారు. ప్రతి సచివాలయం పరిధిలో త్రాగు నీటిసరఫరా సమయంలో 10శ్యాంపిల్స్ తీసి, సిఎంఎం యాప్‌లో అప్ లోడ్ చేయాలని, నిర్లక్ష్యంగా ఉండే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గుర్తించిన ప్రాంతాల్లో డివైడర్ ప్లాంటేషన్ చేపట్టాలని, 15 ఫైనాన్స్ నిధులతో మంజూరైన పనులను వెంటనే పూర్తి చేయడానికి పిన్ పాయింట్ షెడ్యూల్ సిద్దం చేయాలని డిఈఈలను ఆదేశించారు. నిర్మాణంలో ఉన్నజిటిఎస్ లపై రోజు వారీ నివేదిక ఇవ్వాలని, ఈఈలు ప్రత్యక్ష పర్యవేక్షణ చేయలన్నారు. ఈ సమావేశంలో ఎస్ఈ సుందర్రామిరెడ్డి, సిటి ప్లానర్ రాంబాబు, డిసిపి సూరజ్ కుమార్, ఈఈలు విష్ణు, వేణుగోపాల్, డిఈఈలు, ఏఈలు పాల్గొన్నారు.

## గురు పౌర్ణమి సందర్భంగా జూపూడి రంగరాజు ని ఘనంగా సత్కరించిన బిజెపి నాయకులు



**గుంటూరు, 29 జూలై 2026, భారత్ ప్రతినిధి :** గురు పౌర్ణమి సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు జూపూడి రంగరాజు ని బిజెపి నాయకులు ఘనంగా సత్కరించారు. తదుపరి భారతీయ జనతాపార్టీ మూడోమండల అధ్యక్షురాలు గాయత్రి బెహరా గారిచే ఏర్పాటు చేయబడిన నీట్ ఆందోళనలోని నిజ నిజాలపై యువతకు అవగాహన పోస్టర్ ను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జూపూడి రంగరాజు మాట్లాడుతూ కొంతమంది తమ స్వార్థ స్వప్రయోజనాల కోసం దేశం అభివృద్ధి బాటలో పయనించడం ఇష్టం లేక స్వార్థ రాజకీయాలతో నీట్ లీకేజ్ అనే ఉద్యమం పేరుతో విద్యార్థులను రెచ్చగొట్టి పబ్బం గడుపుకుంటున్నారని, నిజంగా వీరికి విద్యార్థుల మీద ప్రేమే ఉంటే పంజాబ్ కేరళ మరియు కర్ణాటకలో జరిగిన పేపర్ లీకేజీలపై ఎందుకు మాట్లాడటం లేదని, అలాగే పేపర్ లీకేజ్ పై ఉద్యమం అంటూ దేశ వ్యతిరేక నినాదాలు, భారత జవానులకు వ్యతిరేకంగా నినాదాలు, హిందూ ధర్మాన్ని కించ పరిచే విధంగా ప్రసంగాలు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఈ విషయాల పైన నేటి యువత ఆలోచింప చేసేలా బిజెపి మూడో మండల అధ్యక్షురాలు ఒక పోస్టర్ను రూపొందించారని ఆ పోస్టర్ను ఈరోజు విడుదల చేయడం జరిగిందని. అలాగే యువత ప్రతిదానికి తొందరపడకుండా నిజనిజాలు తెలుసుకోవాలని, స్వార్థపరుల చేతుల్లో పావులుగా మారి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బిజెపిసీనియర్ నాయకురాలు జూపూడి హైమావతిగారు, బిజెపి గుంటూరు జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు, స్పైసెస్ బోర్డ్ జాతీయ డైరెక్టర్ కొత్తూరి వెంకట సుబ్బారావు, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ వెలగలేటి గంగాధర్ గారు, బిజెపి రాష్ట్ర లిటరేచర్ కమిటీ చైర్మన్ పాలపాటి రవికుమార్, బిజెపి మూడో మండల అధ్యక్షురాలు గాయత్రి బెహరా, మహిళా మోర్చా జిల్లా కోశాధికారి డాక్టర్ స్రవంతి, మూడవ మండల ధార్మిక సెల్ కన్వీనర్ జంధ్యాల పవన్ కుమార్, మూడో మండల బిజెపి కార్యదర్శి అన్న బాల రంగయ్య, మూడవ మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బహుజన ప్రజ్ఞశాలి ఉసా కి ఘన నివాళులు



### ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు

**గుంటూరు, 29 జూలై 2026, భారత్ ప్రతినిధి :** లాల్ నీల్ సిద్ధాంతకర్త, కవి రచయిత గాయకుడు న్యాయ పోరాటాల దిక్సూచి అలుపెరగని పోరాట యోధుడు మహోన్నత వ్యక్తిత్వం గల బహుజన ప్రజ్ఞశాలి (ఉసా) ఉమావులూరి సాంబశివరావు అని నేడు గుంటూరులో జరిగిన ఉసా 6వ సంస్మరణ సభ లో నాయీబ్రాహ్మణ బీసీ, బహుజన ప్రజాసంఘాల వక్తలు కొనియాడుతూ ఘననివాళులుఅర్పించారు. ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు మాట్లాడుతూ పూలే అంబేద్కర్ పెరియార్ సిద్ధాంతాలను తూచాతప్పకుండా జీవితకాలం పాటిస్తూ సాధారణమైన జీవనశైలి తో తెలుగు రాష్ట్రాలలో గొప్ప సిద్ధాంతకర్తగా నీతి నిజాయితీలతో కొనసాగిన బహుజన మేధావిని కోల్పోయామని ఆయన లేనిలోటు బీద వర్గాలకు తీరనిలోటని పేర్కొన్నారు.

# డీఎస్సీపై లోకేశ సవాల్ ను స్పందించే దమ్ముందా జగన్ ? : ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు, 29 జూలై 2026, భారత్ ప్రతినిధి :** రాష్ట్రంలో సైకో పార్టీ మెగా డీఎస్సీపై దుష్ప్రచారం చేస్తోందని, వైసీపీ పుట్టుకే అబద్ధమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ విమర్శించారు. స్థానిక తూర్పు కార్యాలయంలో ఎమ్మెల్యే నసీర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఐదేళ్ల కాలంలో ఒక్క డీఎస్సీ కూడా అమలు చేయలేని జగన్, గుట్కా బ్యాచ్ తో ఆరోపణలు చేయడం దారుణమన్నారు. పారదర్శకంగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు పొందిన వారి ఆత్మస్థైర్యాన్ని దెబ్బ తీసేవిధంగా వైసీపీ నేతలు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. వైయస్సార్సీపి పుట్టకే ఒకఅబద్ధమని విమర్శించారు. ఇసుక మద్యం అక్రమ దందా కొనసాగిస్తూ సైకోలను వాళ్ళింటివాళ్ళుగా నియమించుకున్నారని విమర్శించారు. ఐదేళ్లలో డీఎస్సీ గురించి పట్టించుకోవడం వైసీపీకి చేతకాకపోతే అధికారం చేపట్టిన కేవలం 148 రోజుల్లోనే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ 13 వేలకుపైగా డీఎస్సీ నియామకాలు పూర్తి చేసి చరిత్ర సృష్టించారన్నారు. డీఎస్సీ అంటేనే తెలుగుదేశం పార్టీ అని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న ఉపాధ్యాయుల్లో 80 శాతం మంది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలోనే ఉద్యోగాలు సాధించారని చెప్పారు. డీఎస్సీపై అడ్డగోలు ఆరోపణలు చేస్తోన్న వైసీపీకి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ సవాల్ కు స్పందించే దమ్ము లేదా అని ప్రశ్నించారు. మంత్రి నారా లోకేశ్ పెద్దపెద్ద కంపెనీలను రాష్ట్రానికి తెప్పించి ప్రైవేటు ఉద్యోగాలతోపాటు ప్రభుత్వపరంగా నియామకాలు చేపడుతున్నారని తెలిపారు. అధికారంలో ఉండగా కారుణ్య నియమాకాల పోస్టులు సైతం అమ్ముకున్న నీచ చరిత్ర వైసీపీదని విమర్శించారు. వైసీపీ తరపున డీఎస్సీపై కోర్టుకు వెళ్లిన లాయర్లు సైతం క్షమాపణలు చెప్పి బయటకు వచ్చారని గుర్తు చేశారు. డీఎస్సీపై రాష్ట్రంలో గందరగోళం సృష్టించి నిరుద్యోగుల జీవితాలతో ఆడుకోవద్దని వైసీపీకి హితవు పలికారు. ఒకవైపు డ్రగ్ మాఫియా మరోవైపు అపహరణ వంటి నాయకులను పక్కన పెట్టుకున్న జగన్ ది సైకో పార్టీ అన్నారు. మాజీ ఎమ్మెల్యే ముస్తఫాకు ఒక వ్యక్తి డబ్బులు ఇవ్వాల్సి ఉంటే అతని లారీ తీసుకొచ్చి ఇష్టానురీతిన చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారని తెలిపారు. అధికారం కోల్పోయాక కూడా నిస్సిగ్గుగా అదే తీరుగా ఉన్నారని విమర్శించారు. గతంలో ఎవరైతే అపహరణ కేసులో ఉన్నారో వారే డ్రగ్ కేసుల్లోనూ ఉన్నారని తెలిపారు. పార్టీ ఆఫీసులు, ప్రతిపక్ష నాయకుల ఇళ్ల మీద దాడులు చేసిన వారే విద్యార్థి నాయకులుగా వైసీపీలో చలామణి అవుతున్నారన్నారు. వైసీపీని భూస్థాపితం చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు.

## సత్తెనపల్లిలో సెప్టెంబర్ 12న జాతీయ లోక్ అదాలత్

### పెండింగ్ కేసులను రాజీ మార్గంలోపరిష్కరించుకునేందుకు మరొక మంచి అవకాశం



**సత్తెనపల్లి, 29 జూలై 2026, భారత్ ప్రతినిధి :** గుంటూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 12, 2026 (రెండవ శనివారం) నాడు సత్తెనపల్లి మండల న్యాయసేవా కమిటీ ఆధ్వర్యంలో సత్తెనపల్లిలోని అన్ని కోర్టుల్లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు మం డల న్యాయసేవా కమిటీ ఛైర్మన్, సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వి. విజయకుమార్ రెడ్డి తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్లో సివిల్ తగాదాలు, బ్యాంకు కేసులు, రాజీపడదగిన క్రిమినల్ కేసులు, మనోవర్తి కేసులు, చెక్ బౌన్స్ కేసులు, రెవెన్యూ కేసులు, ప్రీ-లిటిగేషన్ కేసులు తదితర కేసులను రాజీ మార్గంలో పరిష్కరిం చనున్నట్లు పేర్కొన్నారు. కోర్టు ల్లో పెండింగ్లో ఉన్న కేసులను ఇరుపక్షాల పరస్పర అంగీకారంతో త్వరితగతిన పరిష్కరిం చుకునేందుకు లోక్ అదాలత్ మంచి అవకాశమని ఆయన తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకోవాలని కోరారు. అలాగే, కోర్టును ఆశ్రయించక ముందే పరిష్కరించదగిన ప్రీ-లిటిగేషన్ కేసులను కూడా లోక్ అదాలత్ ద్వారా పరిష్క రించుకునే అవకాశం ఉందని తెలిపారు.



## శ్రీశైలంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే గళ్ళా మాధవి దంపతులు

**గుంటూరు, 29 జూలై 2026, భారత్ ప్రతినిధి :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి, శ్రీ భ్రమర గ్రూప్స్ ఎండీ గళ్ళా రామచంద్రరావు బుధవారం శ్రీశైలం మహాక్షేత్రాన్ని సందర్శించి శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, వేద పండితులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం ఆలయ అర్చకులు వేదాశీర్వచనం, తీర్థప్రసాదాలు అందజేశారు.

## ధ్యాన మందిరంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



**గుంటూరు, 29 జూలై 2026, భారత్ ప్రతినిధి :** స్థానిక కొత్తపేట శ్రీ గణేశ్వర రావు వీధిలోని శ్రీ షిరిడి సాయిబాబా ధ్యాన మందిరంలో 29వ తేదీ బుధవారం గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున 5:30 గంటలకు బాబా వారికి కాకడ హారతి ఆరు గంటలకు భక్తులందరికీ చేత బాబా వారికి పంచాంగం పంచామృత అభిషేకాలు, 9:30 గంటలకు సరదాగా సుధా వారిచే సంగీత విభావరి 12:30 గంటలకు మధ్యాహ్నం హారతి అనంతరం భక్తులందరి చేత స్వామివారికి అన్నాభిషేకం, సాయంత్రం 6:00 గంటలకు సంధ్యా హారతి లో విశేషంగా భక్తులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథులుగా ఉమ్మడి ఏపీవైద్య ఆరోగ్య శాఖ డాక్టర్ శనక్కాయల అరుణ, గౌరీ శంకర్ దంపతులు, జిజిహెచ్ రిటైర్డ్ సూపరింటెండెంట్ డాక్టర్ రమణ ఎస్ ఎస్ వి, డా తులసిరామ్ యశస్విలు పూజలలో పాల్గొని బాబా ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో అర్చకులు శ్రీకాంత్ శర్మ, ధ్యాన మందిరం నిర్వాహకులు రోజా లక్ష్మీనరసింహారావు, వేపూరి రాధా రాణి జనార్దన్ రావు దంపతులు ఎలిశెట్టి మాలతి వెంకటేశ్వరరావు దంపతులు ఏనుగుల రమణ సుబ్బారావు దంపతులు, కె.వి రాజేష్, ప్రమీల మాలతి సునీత, సీత, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

## అర్ధవార్షిక క్రైమ్ రివ్యూలో ప్రతిభకు గుర్తింపు

### స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది గోపిరెడ్డికి ఎస్పీ వకుల్ జిందాల్ ప్రశంసాపత్రం



**గుంటూరు, 29 జూలై 2026, భారత్ ప్రతినిధి :** గుంటూరు జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన అర్ధవార్షిక క్రైమ్ రివ్యూ సమావేశం అనంతరం విధుల్లో అత్యుత్తమ ప్రతిభకనబరిచిన అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఘనంగా సత్కరించారు. గుంటూరు అరండల్‌పేట స్పెషల్ బ్రాంచ్‌లో విధులు నిర్వహిస్తున్న గోపిరెడ్డిని ఆయన అందించిన విశిష్ట సేవలను గుర్తించి ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. సమర్థవంతమైన సేవలు, విధి నిర్వహణలో చూపిన అంకితభావానికి గుర్తింపుగా ప్రశంసాపత్రం (కమెండేషన్)తో పాటు అవార్డును అందజేశారు. పోలీసు శాఖలో ఉత్తమ సేవలు అందిస్తున్న సిబ్బందిని ప్రోత్సహించడం ద్వారా ప్రజలకు మరింత నాణ్యమైన పోలీసింగ్ అందించడమే లక్ష్యమని ఎస్పీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇతర ప్రతిభావంతులైన అధికారులు, సిబ్బందిని కూడా సత్కరించి అభినందించారు.

## విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ



**గుంటూరు, 29 జూలై 2026, భారత్ ప్రతినిధి :** స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వర స్వామిఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై అన్నమయ్య సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం పదో తరగతి నుంచి పీజీ చదివే పేద విద్యార్థినీ, విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. సుమారు నలభై రెండు మంది విద్యార్థినీ, విద్యార్థులకు ఐదు లక్షల రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సీహెచ్ మస్తానయ్య, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తవలస హై స్కూల్ దగ్గర ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు మరియు కమిటీ సభ్యులు




**కొత్తవలస, 29 జూలై 2026, భారత్ ప్రతినిధి :** గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని కొత్తవలస మండలంలో శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో భక్తులు మరియు కమిటీ సభ్యులు మాట్లాడుతూ గురు పౌర్ణమి భారతీయ సంస్కృతిలో గురువులకు అత్యున్నత స్థానం కల్పించే పవిత్రమైన పర్వదినమని పేర్కొన్నారు. షిరిడి సాయిబాబా బోధించిన మానవత్వం సేవా భావం సత్యం సహనం వంటి విలువలు ప్రతి ఒక్కరి జీవితంలో ఉండాలని కమిటీ సభ్యులు తెలుపుతూ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య ఆశీర్వచనాలు భక్తులు అందుకున్నారు. మధ్యాహ్నం భారత్ డిఫెన్స్ ఆధ్వర్యంలో 2000 భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవ సభను జయప్రదం చేయండి

బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు



**బాపట్ల , 29 జూలై 2026, భారత్ ప్రతినిధి :** ఆగస్టు 1న భారత ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభం కానున్న "భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం" ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకుని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పాలకొండ నియోజకవర్గ పరిశీలకులు, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు స్థానిక టిడిపి ఇన్చార్జ్ పడాల భూదేవితో కలిసి పార్టీ నాయకులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉత్తరాంధ్ర సమగ్రాభివృద్ధికి, రాష్ట్ర ఆర్థిక రంగానికి ఈ అంతర్జాతీయ విమానాశ్రయం ఒక కీలక మైలురాయిగా నిలవబోతోందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టికి ఇది నిదర్శనమని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రధాని మోదీ హాజరయ్యే ఈ చారిత్రాత్మక రికార్డు సభకు నియోజకవర్గం నుండి పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బూత్ స్థాయి నుండి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో నియోజకవర్గ టిడిపి ముఖ్య నాయకులు, మండల అధ్యక్షులు, క్లస్టర్, బూత్ ఇన్చార్జులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామీణ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలి : సిహెచ్ కుమార స్వామి



**మైలవరం, 29 జూలై 2026, భారత్ ప్రతినిధి :** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గ సంస్థాగత సమావేశంను బుధవారం నాడు ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ వద్ద గల స్వర్ణ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన సమావే శంలో ఎన్టీఆర్ జిల్లా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కిసాన్ మోర్చ అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గంలోని మండల స్థాయి కేంద్రాల్లో నుంచి బిజెపి బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేస్తేనే మండలస్థాయి, నియోజకవర్గస్థాయి లో భారతీయ జనతా పార్టీ అత్యధిక ఓటర్లను కైవసం చేసుకుని మండల స్థాయిలో జిల్లా స్థాయిలో అనుకున్న మేరకుపార్టీనిబలోపేతం చేయాలన్నారు. కార్యకర్త స్థాయి నుంచి ప్రతిఒక్కరికి గుర్తుండాలంటే గ్రామాలలో సమస్యలపై స్పందించి సత్వర పరిష్కారానికి దారి చూపే వాడు వారిని ప్రజలుగుర్తుంచుకుంటారో అక్కడి నుండే భారతీయ జనతా పార్టీ సభ్యులుగా మంచి గుర్తింపు తో పాటు బిజెపినాయకులుగా గుర్తింపు లభిస్తుంది అన్నారు. ఎన్టీఆర్ జిల్లా ఇంచార్జ్ నార్ని తాతాజీ మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ కార్యకర్త పార్టీని బలోపేతం చేయడంతో పాటు అక్రమ వలస దారులను కట్టడి చేయడంలో కీలక పాత్ర పోషించాలన్నారు. ప్రతినెల మండల స్థాయి గ్రామ స్థాయిసమావేశాలు నిర్వహించి పార్టీనిబలోపేతం చేయాలని ఆయన అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 296 బూత్ లు ఉన్న అతిపెద్ద నియోజకవర్గంలో మనకంటూ కొన్ని సీట్లు సంపాదించే స్థాయికి చేరుకోవాలని ఆదిశగా ప్రతి ఒక్కరు శ్రమించాల్సి ఉందన్నారు. సమావేశం అనంతరం గురు పౌర్ణమి సందర్భంగా గురుపూజ్యులైన ఉత్తమ ఉపాధ్యాయులు కొల్లి నాగేశ్వరరావు కి ఆత్మీయ సత్కారం నిర్వహించారు. తదనంతరం ఆహ్వానితులను సత్కరించారు.

# భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవానికి భారీ జనసమీకరణ చేపడతాం

నియోజకవర్గ అధికారులు, నాయకులతో ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి సమీక్ష





**శృంగవరపుకోట, 29 జూలై 2026, భారత్ ప్రతినిధి :** భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా మరియు విజయవంతంగా నిర్వహించేందుకు నియోజకవర్గం నుంచి భారీగా జనసమీకరణ చేపడుతున్నట్లు శృంగవరపుకోట శాసనసభ్యురాలు కోళ్ల లలితకుమారి తెలిపారు. బుధవారం ఎల్.కోటలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని 5 మండలాలకు చెందిన ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు, ఏపీఎంలు, మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ మరియు యూనిట్ ఇన్‌ఛార్జ్‌లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారితోపాటుప్రత్యేకఆహ్వానితులుగాకొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మరియు నియోజకవర్గ పరిశీలకులు చౌదరి బాబ్జీ, దాసరి కార్పొరేషన్ ఛైర్మన్ పాట్నూరి వెంకట రత్నాజీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవ సభకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లు, అధికారుల విధివిధానాలు, పార్టీ శ్రేణుల భాగస్వామ్యంపై నాయకులకు, అధికారులకు ప్రజాప్రతినిధులు దిశానిర్దేశం చేశారు.
**అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ** ఈ చారిత్రాత్మక ప్రారంభోత్సవ కార్యక్రమానికి నియోజకవర్గం నుంచి ప్రజలు, రైతులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చేలా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. సభకు హాజరయ్యే ప్రయాణికులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రవాణా, తాగునీరు, భోజన వసతులు మరియు ఇతర మౌలిక సదుపాయాలను పక్కాగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని ఆకాంక్షించారు.

# కాకినాడ మెడికవర్ హాస్పిటల్స్ లో నూతన హై డిపెండెన్సీ యూనిట్ [హెచ్.డి.యు] ప్రారంభం

**కాకినాడ బ్యూరో, 29 జులై 2026, భారత్ ప్రతినిధి :** మెడికవర్ హాస్పిటల్స్, కాకినాడలో నూతనంగా ఏర్పాటు చేసిన హై డిపెండెన్సీ యూనిట్ హెచ్ డి యు ను నేడు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పెద్దాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ, ఆధునిక వైద్య సదుపాయాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తున్న మెడికవర్ హాస్పిటల్స్ యాజమాన్యాన్ని అభినందించారు. అత్యవసర పరిస్థితుల్లో, క్లిష్టమైన ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న రోగులకు హై డిపెండెన్సీ యూనిట్ ఎంతో ఉపయోగపడుతుందని, అత్యాధునిక పరికరాలు, అనుభవజ్ఞులైన వైద్యులు, శిక్షణ పొందిన నర్సింగ్ సిబ్బందితో ఈ హై డిపెండెన్సీ యూనిట్‌ను అందుబాటులోకి తీసుకు వచ్చిన మెడికవర్ హాస్పిటల్ యాజమాన్యాన్ని అభినందించారు. అనంతరం మెడికవర్ హాస్పిటల్, కాకినాడ సెంటర్ హెడ్ నంది కోళ్ళ అంజిబాబు మాట్లాడుతూ,పెద్దాపురం నియోజకవర్గ ప్రజల



తో పాటు జిల్లా వ్యాప్తంగా, అలాగే కోనసీమ జిల్లాల్లోని అనేక మంది ప్రజలకు ఆరోగ్య సమస్యలు, శస్త్రచికిత్సల అవసరాల సమయంలో తన సొంత డబ్బులతో వైద్య సహాయం అందించిన వ్యక్తి నిమ్మకాయల చినరాజప్ప తెలిపారు. కాకినాడ, పరిసర ప్రాంతాల ప్రజలకు అత్యాధునిక, నాణ్యమైన వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో హైడిపెండెన్సీ యూనిట్ (హెచ్ డియు)



ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న రోగులకు నిరంతర పర్యవేక్షణ, అత్యవసర వైద్య సేవలు మరియు మెరుగైన చికిత్స అందించేలా ఈ యూనిట్‌ను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. భవిష్యత్తు లో కూడా ప్రజలకు ప్రపంచ స్థాయి వైద్య సేవలను అందించేందుకు మెడికవర్ హాస్పిటల్స్ నిరంతరం కృషి చేస్తుందని ఆయన తెలిపారు.

# డిఎస్సీ పేపర్ లీక్ పై సమగ్ర విచారణ జరిపించాలి

మాజీ ఎంపి మార్గాని భరత్ రామ్

**రాజమహేంద్రవరం బ్యూరో, 29 జూలై 2026, భారత ప్రతినిధి :** డిఎస్సీ పేపర్ లీక్ పై సమగ్ర విచారణ జరిపించాలని వైఎస్ఆర్సిపి జాతీయ అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయనమాట్లాడారు. రాష్ట్రంలో పరిపాలన అధ్వానంగా మారిందని వరుసగా పేపర్ లీక్ లకు పాల్పడుతు కోట్లాది రూపాయలు దండుకుంటూ మెరిట్ విద్యార్థులకు కూటమి ప్రభుత్వం అన్యాయం చేస్తుందని ఆయన



ఆరోపించారు. విద్యావ్యవస్థలో లోపాలపై నిరసన తెలు పుతున్న నాపై పోలీసులే దాడి చేసి తానే పోలీసులపై దాడి చేసినట్లుగా నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేశారని ఎవరిపై ఎవరెవరు దారులు చేశారో నావద్ద వీడియోలు ఉన్నాయన్నారు. స్పోర్ట్స్‌కోటా పేరుతో 15 నుంచి 20 లక్షలకు డిఎస్సీ ఉద్యోగాలు అమ్ముకున్నారని, నిజమైన క్రీడాకారులకు తీవ్ర అన్యాయం జరిగిందని వారంతా జగన్ వద్దకు వచ్చి మొరపెట్టుకున్నారని వివరించారు. ఎపిలో జరిగిన డిఎస్సీ లీకేజీ, అవకతవకలపై సిబిఐ లేదా, సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించడానికి సిద్ధమా అని ప్రశ్నించారు. తప్పుడు కేసులకు భయపడే ప్రసక్తే లేదని ఎప్పుడెప్పుడు అరెస్టు చేస్తారా అని ఎదురుచూస్తున్నానన్నారు.

# ఇంటింటికీ తెలుగుదేశం'తో సంక్షేమ పథకాల విస్తృత ప్రచారం

మాజీ జడ్పీటీసీ నులుకుర్తి వెంకటేశ్వరరావు

**కాకినాడ బ్యూరో (కరప), 29 జూలై 2026, భారత్ ప్రతినిధి :** ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేరవేసే లక్ష్యంతో 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మాజీ జడ్పీటీసీ నులుకుర్తి వెంకటేశ్వరరావు తెలిపారు. కాకినాడ రూరల్ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో బుధవారం పి. వెంకటాపురం గ్రామంలో ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. ఈ పర్యటనలో మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావుతో కలిసి నులుకుర్తి వెంకటేశ్వరరావు ఇంటింటికీ వెళ్తూ ప్రజలతో నేరుగా



ముచ్చటించారు. గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రజా ప్రయోజన నిర్ణయాలను ప్రజలకు పూసగుచ్చినట్లు వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, వారి సూచనల ఆధారంగా పాలనను మరింత మెరుగ్గా ముందుకు తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ కర్రి వెంకటరాజు, గ్రామ కమిటీ నాయకులు పిల్లి వెంకటేశ్వర రావు, పిల్లి రాంబాబు, మాజీ సర్పంచ్ పిల్లి కృష్ణ ప్రసాద్ (బుజ్జి), మాజీ కార్పొరేటర్ పలివెల త్రిమూర్తులు గాయత్రి, నరసింగరావు, మాసుమెను గంగయ్య, కాళ్ళ శ్రీనివాస్‌లతో పాటు స్థానిక బూత్ కన్వీనర్లు, కూటమి నాయకులు, టీడీపీ కార్యకర్తలు, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## గురుపౌర్ణమి వేడుకల్లో సాయిబాబా ఆలయాలకు కిటకిటలాడిన భక్తులు



**చెరుకుపల్లి, 29 జూలై 2026, భారత్ ప్రతినిధి :** గురుపౌర్ణమిని పురస్కరించుకుని బుధవారం మండలంలో సాయిబాబా ఆలయాలు భక్తుల రద్దీతో తీవ్రంగా కిటకిటలాడాయి. మండల కేంద్రమైన చెరుకుపల్లితో పాటు గుళ్ళపల్లి, ఆరంబాక, గూడవల్లి గ్రామాల్లోని బాబా ఆలయాల్లో తెల్లవారుజాము నుంచే భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని సాయిబాబాకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వ హించారు. ఈ సందర్భంగా వేద పండితులు కృష్ణమూర్తి, నగేష్, ఆచార్యులు భక్తుల గోత్రనామాలతో పూజలు జరిపి, సాయి నాథ మంత్రోచ్ఛారణ నడుమ ఆశీర్వచనాలు అందించారు. అనంతరం భక్తులకు ఆలయ కమిటీలు, దాతల ఆధ్వర్యంలో అన్నదానం, ప్రసాదవితరణ వైభవంగా నిర్వహించారు. గురు పౌర్ణమి ని పురస్కరించుకుని విద్యుత్ దీపాలు, పుష్పాలతో ఆలయాలను నయన మనో హరంగా అలంకరించిన తీరు భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది.

## ఆగస్టు 15 తర్వాతే వరి సాగు

బాపట్ల వ్యవసాయ పరిశోధనాధికారిణి మృదుల




**చెరుకుపల్లి (గూడవల్లి), 29 జూలై 2026, భారత్ ప్రతినిధి :** ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా రైతులు ఆగస్టు 15 తర్వాతే వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వరిసాగు చేపట్టాలని బాపట్ల వ్యవసాయ పరిశోధ నాధికారిణి కే. మృదుల సూచించా రు. బుధవారం చెరుకుపల్లి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గూడవల్లి గ్రామంలో నిర్వహించిన 'పొలం పిలుస్తోంది' కార్యక్ర మంలో ఎండి. ఫరూక్ అధ్యక్షతన ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిం చారు. ప్రస్తుతం రైతులు ఎక్కువగా అపరాలు (మినుము, పెసర వంటివి), రాగి, జొన్న వంటి తక్కువ నీటి అవసరం ఉన్న ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రాధా న్యం ఇవ్వాలని కోరారు. ఒకవేళ వరి సాగు చేయాలనుకుంటే ఎమ్.టి.యు. 1224, బి.పి.టి. 3082, ఎమ్.టి.యు. 1282, బి.పి.టి. 5204 వంటి తక్కువకాల పరిమితి రకాలను మాత్రమే ఎంచుకోవాలని ఆమె రైతులకు సలహా ఇచ్చారు. ఈ సమావేశంలో స్థానిక పశువైద్యాధికారిణి జ్యోత్స్న, పి.ఎ.సి.ఎస్ అధ్యక్షుడు నరేంద్ర కుమార్, సాగునీటి సంఘం అధ్యక్షుడు రామాంజనేయులు స్థానిక రైతులు పాల్గొన్నారు.

# అధికారుల చొరవతో అమలాపురం చేరిన మస్కట్ బాధితురాలు



**డా. బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బ్యూరో, 29 జులై 2026, భారత్ ప్రతినిధి :** అమలాపురానికి చెందిన గల్ఫ్ ఏజెంట్ నతానియల్ ద్వారా వెళ్లిన మహిళ.. వెంకటలక్ష్మి మస్కట్ దేశంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ కే.సి.ఎం సమన్వయంతో ఆమెను సురక్షితంగా భారతదేశానికి తీసుకురావడం జరిగింది. వెంకటలక్ష్మి కుటుంబ ఆర్థిక ఇబ్బందుల కారణంగా 2025 నవంబర్ నెలలో నతాని యేలు అనే ఏజెంట్ ద్వారా ఉపాధి కోసం మస్కట్ వెళ్లారు. అయితే అక్కడికి చేరుకున్న తర్వాత సరైన ఉద్యోగం లభించక సుమారు రెండు నెలల పాటు ఏజెంట్ కార్యాలయంలోనే ఉం చారు. అనంతరం ఒక కుటుంబంలో గృహ కార్మికురాలిగా పనికి పంపగా, అక్కడ తొమ్మిది మంది పిల్లల సంరక్షణతో పాటు ఇంటి పనులన్నీ చేయాల్సి వచ్చింది. ఎంత కష్టపడి పనిచేసినానాలుగు లక్షల రూపాయలు చెల్లిస్తేనే భారతదేశానికి పంపుతామని స్పష్టం చేసినట్లు బాధితురాలు వివరించింది. ఈ నేపథ్యంలో కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా జాయింట్ కలెక్టర్‌ను కలిసి వెంకటలక్ష్మి భర్త సూర్యనారాయణ ఫిర్యాదు సమర్పించారు. వెంటనే ఆ ఫిర్యాదును కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్‌కు అప్పగించగా, జిల్లా కలెక్టర్ డాక్టర్ మహేష్ కుమార్ రావిరాల ఆదేశాల మేరకు సంబంధిత ఏజెంట్‌తో నిరంతర సంప్రదింపులు జరిపి, బాధితురాలి పరిస్థితిని వివరించి, కుటుంబ సభ్యులు మరియు సంబంధిత ఏజెంట్ సహకారంతో ఆమెను సురక్షితంగా భారతదేశానికి రప్పించినట్లు కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ నోడల్ అధికారి వి. సుబ్బారావు, సమన్వయకర్త గోళ్ళ రమేష్ తెలిపారు. భారతదేశానికి చేరుకున్న అనంతరం చుట్టుగుల్ల వెంకటలక్ష్మి తనభర్త సూర్య నారాయణతో కలిసి జిల్లా జాయింట్ కలెక్టర్‌ను కలిసి తమకు అండగా నిలిచిన జిల్లా కలెక్టర్, కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ అధికారులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కడి యాల సత్తిబాబు, షేక్ బీబి సఫియా తదితరులు పాల్గొన్నారు.

# పేపర్ లీక్ సవరణ బిల్లుకు లోక్ సభ ఆమోదం

**మూజువాణి ఓటుతో పాసైన యాంటీ-పేపర్ లీక్ బిల్లు**

**అక్రమాలకు పాల్పడితే గరిష్టంగా పదేళ్ల జైలు.. రూ.50 లక్షలు జరిమానా**

**బిల్లును జేపీసీకి పంపాలని విపక్షాల డిమాండ్**

**ప్రతిపాదించిన సవరణలు వీగిపోయాయి : స్పీకర్ ఓం బిర్లా**



**న్యూఢిల్లీ :** వరుసగా నిరసనలు, ఆందోళన లు, నినాదాలతో అట్టుడికిన లోకసభలో చివరికి యాంటీ పేపర్ లీక్ చట్టసవరణ బిల్లుకు ఆమోదం లభించింది. విపక్షాల నినాదాల మధ్య మూజువాణి ఓటుతో సభబిల్లుకు ఆమోదం తెలిపింది. బిల్లును జేపీసీకి పంపాలని కొందరు ఎంపీలు డిమాండ్ చేసినా, వారు ప్రతిపాదించిన సవరణలు వీగిపోయినట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. అనంతరం స్పీకర్ ఓం బిర్లా లోక్సభను గురువారానికి వాయిదా వేశారు. పేపర్ లీక్లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇందుకు సంబంధించి బిల్లులో నిబం ధనలు రూపొందించామని తెలిపింది. యాంటీ పేపర్ లీక్ బిల్లుపై చర్చ సందర్భంగా లోక్ సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ చేసిన వ్యా ఖ్యలతో సభలో గందరగోళం ఏర్పడింది. మూర్ఖులు ఎవరి మాటలు వినరని విద్యార్థులు తన తో చెప్పారని రాహుల్ పేర్కొన్నారు. రాహుల్ చేసిన ఈ వ్యాఖ్యలపై అధికారపక్ష సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. విద్యార్థి పేరుతో అన్-పార్లమెంటరీ పదాన్ని రాహుల్ వాడటం వల్లే తమ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు పార్లమెంటు వ్యవ హారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. తప్పంతా రాహులే అని అన్నారు. యువత సెంటిమెంట్ను అందరం గౌరవించాల్సిన అవ సరం ఉందని లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. తీవ్ర వేదన తర్వాతే ఢిల్లీ జంతర్ మంతర్ వేదికగా విద్యార్థులు ఆందోళనకు దిగారని చెప్పారు. నీట్-యూజీ 2028 పేపర్ లీక్ పై విద్యార్థులు చేస్తు న్న నిరసనలు కోపం మాత్రమేనని, హింసకాదని, అవి భారతదేశభవి ష్యత్ తరాల ఆకాంక్షలు, ఆందోళనలకు ప్రతిబింబమని పేర్కొన్నారు. ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో ఉన్న విద్యార్థులు పేపర్ లీక్ ఘటనలతో ఆం దోళనకు గురయ్యారని చెప్పారు. మూర్ఖులు ఎవరి మాటలు వినరని విద్యార్థులు తనతో చెప్పారని రాహుల్ పేర్కొన్నారు. రాహుల్ చేసిన ఈ వ్యాఖ్యలపై అధికారపక్ష సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. యువత ఆందోళనలను దేశ ప్రజలు అర్థం చేసుకున్నారని చెప్పారు. అయితే రోడ్లపైకి వచ్చిన విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జ్ చేసి హిం సించారని రాహుల్ గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులపై దా డికి కేంద్ర హోం మంత్రి అమిత్ నే అనుమతి ఇచ్చారని ఆరోపించారు. యాంటీ పేపర్ లీక్ బిల్లుపై జరిగిన చర్చలో అంతకుముందు పీఎంవో సహాయమంత్రి జితేంద్రసింగ్ సమాధానం ఇచ్చారు. చర్చ సందర్భంగా సందర్భంగా విపక్షాలు విపక్షా చేసిన ఆరోపణలను ఆయన తిప్పికొట్టారు. ఇప్పటివరకు 152 సార్లు పేపర్ లీక్లు జరిగాయన్న కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకాగాంధీ ఆరోపణలకు ఆధారమే లేదని అన్నారు. ప్రతిపక్ష నేత రాహుల్ వ్యాఖ్యలు ఆశ్చర్యం కలిగిస్తున్నాయని జితేంద్రసింగ్ అన్నారు. రాహుల్ వ్యాఖ్యలు చూస్తే సభా సంప్రదాయాలపై ఆయనకు అవగాహన లేదని రుజువవుతోందన్నారు. రాహుల్ గాంధీ అప్రజాస్వా మిక భాష వాడారని దుయ్యబట్టారు. ప్రతిపక్షాలను చూస్తుంటే ఈ దృశ్యం చాలా నిరాశ కలిగించేలా ఉంది. ఇంతటి ముఖ్యమైన బిల్లుపై చర్చ జరుగుతున్నప్పుడు ప్రధాని మోదీ చిత్తశుద్ధితో, ఎంతో సున్ని తత్వంతో ఈ బిల్లును సభలోకి తీసుకొచ్చినప్పుడు సీరియస్ గా చర్చిం చి, సలహాలు ఇవ్వడానికి బదులు రాజకీయం చేసేందుకు ప్రయత్ని స్తున్నారు. ప్రతిపక్ష నేత ప్రవర్తన చూసి నేను ఆశ్చర్యపోతున్నాను. రాహుల్ గాంధీ అప్రజాస్వామిక భాష వాడారు. ఆయన వాడిన పదా లు సభా సంప్రదాయాలకు విరుద్ధమైనవి. అంతేకాదు అది ఎంతటి అన్పార్లమెంటరీ పదమంటే ఆ పదాన్ని పదమంటే ఆ పదాన్ని నేను నా నోటితో ఉచ్చరిం చలేను. త తనను రాను ఇడియట్ అనుకున్నప్పటికీ, ఆ పదాన్ని ఇక్కడ వాడకూడదు. సభ వెలుపల వెళ్లి అనవచ్చు కానీ, సభలో అనటానికి వీల్లేదు. ప్రతిపక్ష నేతకు ఇలాంటి పార్లమెంటరీ నిబంధనల గురించి అవగాహన లేకపోవడం నాకు ఆశ్చర్యం కలిగిస్తోందని ఆయన పేర్కొన్నారు.

## 150 సార్లు పేపర్ లీక్ అయ్యిందనడానికి ఆధారాలేవు : జితేంద్ర సింగ్

విద్యార్థులపై లాఠీ ఛార్జ్, కాల్పుల ఆదేశాలపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను జితేంద్ర సింగ్ ఖండించారు. కాల్పుల ఆదేశాలను మం త్రి ఇవ్వరు మేజిస్ట్రేట్ ఇస్తారు. అసలు కాల్పులు జరగనే లేదు. బాష్ప వాయువు ప్రయోగించారు. కాల్పులు జరగకపోతే ఆదేశాలు ఇచ్చారనే మాటకు అర్థం లేదు. హోంమంత్రి విదేశాలకు వెళ్లారని ఆరోపణలు చేస్తున్నారు. హోంమంత్రి విదేశాలకు వెళ్లినట్లు మాకెలాంటి సమాదారం లేదు. అవాస్తవాలు చెప్పి సభ నుంచి వెళ్లడం బాధ్యతాయుతం కాదు. ప్రధాని నివాసం ముందు బైఠాయించి నిరసన తెలపడం సమం జసం కాదు. ప్రధాని నివాసం ముందు నిరసన సముచితం కాదని చెప్పినా పట్టించ పట్టించుకోలేదు. 150 సార్లు పేపర్లు లీక్ అయ్యాయని ప్రియాంక గాంధీ ఆరోపించారు. అన్నిసార్లు పేపర్ లీక్ అయ్యాయనేందుకు ఎలాంటి ఆధారాలు లేవు. 150 సార్లు పేపర్ లీక్ వల్ల 750 కోట్ల విద్యార్థులపై ప్రభావం పడిందన్నారు. దేశ జనాభాను ప్రపంచ జనాభాతో పోల్చి ప్రియాంక చెప్పారు. ఎన్డీఏ హయాంలో 30 శాతం మేర ఉన్నత విద్యాలయాలు పెరిగాయి. ఎన్డీఏ హయాంలో 763 యూనివర్సిటీల నుంచి 12938 పెంచాం అని జితేంద్ర సింగ్ అన్నారు.

## అక్రమాలకు పాల్పడితే 10 ఏళ్ల జైలు శిక్ష

పబ్లిక్ ఎగ్జామ్స్ సవరణ బిల్లు-2026లో పరీక్షల్లో అక్రమ పద్ధతు లను అవలంబిస్తే కనీసం 5 ఏళ్ల నుంచి గరిష్టంగా 10 ఏళ్ల వరకు జైలు శిక్ష విధించేలా చట్టంలో మార్పులు ప్రతిపాదించింది. జరిమానాను 10 లక్షల నుంచి 50 లక్షలకు పెంచేందుకు ప్రతిపాదన చేసింది. సర్వీస్ ప్రొవైడర్కి విధించే జరిమానాను కోటి నుంచి 5 కోట్లకు పెంచుతూ నిబంధన చేర్చింది. పరీక్షల నుంచి సర్వీస్ ప్రొవైడర్స్ ని నిషేధించే కాలా న్ని 4 ఏళ్ల నుంచి8 ఏళ్లకు పొడిగిస్తూ ప్రతిపాదన చేసింది. నేరం రుజు వైతే, కంపెనీ డైరెక్టర్లు లేదా ఉన్నతాధికారులకు కనీసం 5 ఏళ్ల జైలు శిక్ష, 5 కోట్ల వరకు జరిమానా విధో అనున్నారు. వ్యవస్థీకృత పరీక్షా కుంభకోణాలకు సంబంధించి శిక్ష, జరిమానాల్లో కూడా కేంద్రం మార్పులు ప్రతిపాదించింది. కనీస శిక్షను 5 ఏళ్ల నుంచి 7 ఏళ్లకు, కనీస జరి మానాను కోటి నుంచి 10 కోట్లకు పెంచింది. పరీక్షా కుంభకోణాలపై దర్యాప్తు చేయడానికి ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది. పోలీసులు, కేంద్ర దర్యాప్తు సంస్థ లేదా టాస్క్ ఫోర్స్ మొత్తం దర్యాప్తును 2 నెలల్లోపు పూర్తి చేసేలా మార్పులు ప్రతిపాదిం చింది. నీట్ పేపర్ లీక్, సీజేపీ అధ్వర్యంలో విద్యార్థుల ధర్నాతో కేంద్రం కఠిన శిక్షలను విధించేలా మార్పులు, చేర్పులతో సవరణ బిల్లును తీసుకువచ్చింది.

## 'వందేమాతరం'ను అవమానిస్తే ఇకపై శిక్ష..

జాతీయ గేయం 'వందేమాతరం'ను ఉద్దేశపూర్వకంగా అవమానించడాన్ని శిక్షార్హ నేరంగా ప్రకటించే 'జాతీయ గౌరవానికి అవమాన నిరోధక (సవరణ) బిల్లు-2026'కు రాజ్యసభ బుధవారం ఆమోదం తెలిపింది. ప్రస్తుతం జాతీయ జెండా, జాతీయ గీతానికి ఉన్న చట్టపరమైన రక్షణను ఇకపై వందేమాతరానికీ వర్తింపజేయనున్నారు. బిల్లుపై సుదీర్ఘ చర్చ అనంతరం ఎగువ సభ దీన్ని ఆమోదించింది. బిల్లుపై చర్చ సందర్భంగా సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా సభకు రావాలని ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేశారు. ఆప్, కాంగ్రెస్, సీపీఎం సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేయగా, అనంతరం ప్రతిపక్ష సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. ఇరు పక్షాల సభ్యులు తమ అభిప్రాయాలు వెల్లడించిన తర్వాత కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ సమాధానం ఇచ్చారు.

# మూర్ఖులు ఎవరి మాటా వినరు!

**విద్యార్థులపై ఫైరింగ్ ఆర్డర్ ఇచ్చిందెవరు?**

**లోక్సభలో రాహుల్ ఘాటు విమర్శలు**

**న్యూఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోడీజీ.. అమిత్ షాను తప్పించండి అని లోక్సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. తాను ఎవ్వరికీ క్షమాపణ చెప్పే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. విద్యార్థులపై దాడి జరుగు తున్నప్పుడు కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్లమెంట్ భవన్ నుంచి పోలీసులతో ఫోనులో తాను కళ్లారా చూసి నట్టు తెలిపా రు. ఘటనకు బాధ్యత వహిస్తూ అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యా సంస్థల నుంచి ఆర్ఎస్ఎస్ ప్రతి నిధులను తొలగించాలని బుధవారమిక్కడ ఇందిరాగాంధీ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు.

## సభలో నన్ను మాట్లాడనివ్వలేదు

మీరు చూశారు(విలేకరులను ఉద్దేశించి).. నేడు లోక్సభలో ప్రతిపక్షనేతనైనా నన్ను మాట్లాడనివ్వలేదు. నేను సభలో క్రమశిక్షణ తీసుకురమ్మని స్పీకర్ను అనేకసార్లు కోరాను. కిరణ్ రిజిజు, రాజ్నాథ్ సింగ్, తదితరులు మాట్లాడటానికి అనుమతి పొందారు కానీ నాకు అనుమతి లేదు. అమిత్ షా గురించి నేను చెప్పిన మాటలు కారణమని చెప్పారు. నేను అమిత్ షా ఆ క్రూరత్వానికి బాధ్యుడని చెప్పాను. నేను క్షమాపణ చెబితే మాట్లాడనిస్తామని హామీ ఇచ్చారు. మొదటి విషయం ఏమిటంటే నేను బిజెపి, ఆర్ఎస్ఎస్ లేదా వారితో ఆనుబంధం ఉన్న ఎవరికీ ఎప్పటికీ క్షమాపణ చెప్పను. ఇది అర్థం చేసుకోవాలి. రెండవ విషయం ఏమిటంటే దేశానికి ముఖ్యమైన అంశాలను లేవనెత్తడంప్రతిపక్ష నేతగా నా హక్కు. నేడు నాకు అత్యంత ముఖ్యమైన అంశం ఇది అని రాహుల్ గాంధీ అన్నారు.

## మేకులు గుచ్చిన లాఠీలతో కొట్టారు

ఢిల్లీ వీధుల్లో మన విద్యార్థులపై పెల్లెట్ గన్లతో క్రూరంగా దాడి చేశారు. పెల్లెట్ గన్తో కాల్చబడిన ఒక బాలుడు దాదాపు తన జీవితాన్ని కోల్పోయే అవకాశం ఉంది. నేను వైద్య ధృవీకరణ పత్రాన్ని చూశాను. ఎయిమ్స్ వైద్య ధృవీకరణ పత్రం. అది పెల్లెట్ గన్లతో కాల్చబడిందని చూపిస్తోంది. సాధారణ లాఠీలు కాదు మేకులు ఉన్న లాఠీలతో విద్యార్థులను కొట్టారు. పోలీసులకు మేకులు ఉ న్న లాఠీల ఆలోచన ఎక్కడ నుంచి వచ్చింది? మహిళలు, మైనర్లను కొట్టారు అని కాంగ్రెస్ నేత ఆరోపించారు. నేను జూలై 25న అమిత్ షా గారికి లేఖ రాశాను. హోం మంత్రిగా మీరు ప్రాణాంతక పెల్లెట్ గన్ల వినియోగానికి అను మతి ఇచ్చారా లేదా? ఇవ్వకపోతే ఎవరు ఇచ్చారు?, సౌదా దుస్తుల్లో కనిపించి లాఠీల తో విద్యార్థులను కొట్టిన వారు పోలీసు సిబ్బందా? లేదా స్వచ్ఛంద సేవకులా.. వారి నియామకానికి ఎవరు అనుమతి ఇచ్చారు? అని రెండు ప్రశ్నలు అడిగాను. లేఖకు జవాబు రాలేదు. అంగీకారం కూడా రాలేదు. కాబట్టి విద్యార్థులకు న్యాయం లభిస్తుంది. ఈ రోజు కాకపోతే రేపు లభిస్తుంది అని రాహుల్ గాంధీ అన్నారు.

## అమిత్ షాను తప్పించాలి

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీజీకి మా సలహా.. అమిత్ షాను మంత్రి పదవి నుంచి తొలగించండి. ఎవరు ఆదేశం ఇచ్చారు? ఎలా జరిగింది? మన పిల్లలపై పెల్లెట్ గన్ల వినియోగానికి ఎవరు అనుమతి ఇచ్చారు? ఎందుకు ఇచ్చారు? అనే దానిపై సుప్రీం కోర్టు పర్యవేక్షణలోస్వతంత్ర ఉన్నత స్థాయి కమిటీ విచారణ చేయాలి. పార్లమెంటు భవ నంలో నేను నా కళ్లతో చూశాను. హోం మంత్రి పోలీసు అధికారులకు ఫోన్ చేస్తున్నారు. మంత్రి జితేంద్ర సింగ్ కు అమిత్ షా నుంచి ఒకటి తర్వాత ఒకటి కాల్స్ వస్తున్నాయి. కాబట్టి వీధుల్లో ఏం జరుగుతోందో ఆయనకు తెలుసు. రెండు అవకాశాలు ఉన్నాయి. ఒకటి ఆయనే అదే శం ఇచ్చారు. రెండోది ఆయనకు తెలియకుండా జరిగింది. రెండిం టిలోనూ ఆయన బాధ్యుడు అని కాంగ్రెస్ నేత ఆరోపించారు.



## ప్రధాని సారీ చెప్పాలి

విద్యార్థులపై ప్రతీకార చర్యలు జరుగుతున్నాయి. ముఖ గుర్తింపు సాంకేతికత ఉపయోగిస్తున్నారు. వారిని బెదిరిస్తున్నారు. బజరంగ్ దళ్ వారిని కొడుతోంది. అందుకే నేను ఈ రోజు ఇక్కడ నిలబడి ఉన్నా ను. ప్రతి విద్యార్థి, వారి తల్లిదండ్రులకు తెలియజేయాలని అనుకుంటు న్నాను. ప్రభుత్వం ఇలా చేస్తోంది. వీరు మన పిల్లలు. మన భవిష్యత్తు. ప్రభుత్వానికి వారిపై దాడి చేసే బెదిరించే కొట్టే హక్కు లేదు.ఇది యు వత యొక్క లోతైన వ్యక్తీకరణ. ఈ ఉద్యమాన్ని అణచివేయడం సా ధ్యం కాదు. విద్యా వ్యవస్థను సంస్కరించాలి. కాగితాలు లీక్ కాకుండా చూడాలి. విద్యార్థులపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి. ప్రధానమంత్రి విద్యార్థులకు క్షమాపణ చెప్పాలి అని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు.

## ఆర్ఎస్ఎస్ సభ్యులను తొలగించాలి

లోక్సభలో నాకు మాట్లాడే హక్కు ఉంది. నేను స్పష్టంగా చెప్పా ను నేను మీకు ఎప్పటికీ క్షమాపణ చెప్పను. అందుకే నేను మాట్లా డలేకపోయాను. ఈ పత్రికా సమావేశం నిర్వహించాల్సి వచ్చింది. - నేను మాట్లాడాల్సిన వేదిక లోక్సభ. అక్కడ ప్రతిసారీ మాట్లాడటానికి - ప్రయత్నించినప్పుడు అడ్డుకుంటున్నారు. విద్యా సంస్థల నుంచి = ఆర్ఎస్ఎస్ఎసభ్యులను తొలగించాలని కాంగ్రెస్ నేత డిమాండ్ చేశారు.

# జెన్ జీ'లపై కంగనా రనౌత్ వ్యాఖ్యలు సరికాదు

## తప్పపట్టిన నటుడు సోనూసూద్

**ముంబై,జూలై29 :** 'జెన్ జీ'లపై ప్రముఖ బాలీవుడ్ హీరోయిన్ కంగనా రనౌత్ చేసిన కామెంట్లపై నటుడు సోనూసూద్ స్పందించారు. 'జనరేషన్ గట్టర్' అంటూ కంగనా చేసిన వ్యాఖ్యలను ఆయన తప్పుబట్టారు. కంగనా వ్యాఖ్యలు అవమానకరంగా ఉన్నాయని, ఆమె అలా మాట్లాడి ఉండాల్సింది కాదని సోనూసూద్ అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆమె ఏం మాట్లాడిందో నేను వినలేదు. యువత వల్లే నటులకి గుర్తింపు వస్తుంది. వారే మనల్ని ఈ ఉన్నత స్థానానికి చేరుస్తారు. జనాలు మనకు మద్దతుగా నిలిచినంత కాలమే మనం ఇక్కడ రాణించగలం. వారు లేకపోతే మన మనుగడ కష్టం' అని అన్నారు. కంగనా రనౌత్ జెన్ జీలను 'గట్టర్' అని సంబోధించిన విషయాన్ని రిపోర్టర్లు గుర్తు చేయగా.. కంగనా నిజంగానే అలా అని ఉంటే.. ఆమె వ్యాఖ్యలు చాలా అవమానకరం. కంగనా అలా మాట్లాడి ఉండాల్సింది కాదు. మనం ఏం మాట్లాడుతున్నామో చాలా జాగ్రత్తగా ఆలోచించుకోవాలి. ఎందుకంటే ప్రజలు దేవుడితో సమానం. మీ వృత్తి ఏదైనా కావచ్చు.. ప్రజలు మీతో కనెక్ట్ అయి ఉన్నంత వరకే ఈ ప్రపంచంలో మీ ఉనికికి విలువ ఉంటుంది' అని హితవు పలికారు.

# టీటీడీ పేరుతో సైబర్ నేరగాళ్ల మోసం

## నకిలీ వెబ్సైట్ గుర్తించిన టీటీడీ అధికారులు

**తిరుమల:** తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పేరుతో సైబర్ మోసగాళ్లు కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్నారు. టీటీడీ అధికారిక వెబ్సైట్ను పోలి ఉండేలా ఫేక్ వెబ్సైట్ రూపొందించి, భక్తులను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. నకిలీ వెబ్సైట్ను సృష్టించి, అర్జిత సేవలు, వీఐపీ బ్రేక్ దర్శనం, శ్రీవాణి ట్రస్ట్ దర్శన టికెట్లు అందుబాటులో ఉన్నట్లు చూపిస్తూ భక్తులను ఆకర్షిస్తున్నారని తెలిపారు. ఈ ఫేక్ వెబ్సైట్లో టికెట్లు బుక్ చేసేందుకు ప్రయత్నించే భక్తుల నుంచి వ్యక్తిగత వివరాలు, బ్యాంకింగ్ సమాచారం, ఆన్లైన్ చెల్లింపులు సేకరించి సైబర్ మోసాలకు పాల్పడే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. టీటీడీ అధికారిక వెబ్సైట్ను పోలి ఉండేలా డిజైన్ చేయడంతో చాలామంది భక్తులు ఇది అసలైన వెబ్సైట్గా భావించి మోసపోయే ప్రమాదం ఉందని తెలిపారు. ఇలాంటి నకిలీ వెబ్సైట్ల విషయంలో ఇప్పటికే పలుమార్లు టీటీడీ భక్తులకు హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిపారు. వేంకటేశ్వరస్వామి దర్శనం, అర్జిత సేవలు, వసతి, శ్రీవాణి ట్రస్ట్ టికెట్లు వంటి అన్ని బుకింగ్లను టీటీడీ అధికారిక వెబ్సైట్ లేదా అధికారిక యాప్ ద్వారానే బుకింగ్ చేసుకోవాలని అధికారులు స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలు, తెలియని లింకులు, అనధికార వెబ్సైట్లను నమ్మొద్దని టీటీడీ అధికారులు సూచించారు. వెబ్సైట్ అడ్రస్ను ఒకటికి రెండుసార్లు పరిశీలించి మాత్రమే ఆన్లైన్ చెల్లింపులు చేయాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు. అనుమానాస్పద వెబ్సైట్లు లేదా లింకులు కనిపిస్తే వెంటనే టీటీడీ అధికారులకు లేదా సైబర్ క్రైమ్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. భక్తులు అప్రమత్తంగా ఉంటేనే ఇలాంటి సైబర్ మోసాల నుంచి బయటపడవచ్చని టీటీడీ అధికారులు పేర్కొన్నారు.

# అత్యుత్తమ డిజిటల్ పౌరసేవల వేదికగా మీ-సేవ

## అధికారులతో ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

**హైదరాబాద్,జూలై29 :** ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత సులభతరంగా, వేగవంతంగా, పారదర్శకంగా అందించేందుకు మీ-సేవ వ్యవస్థను దేశంలోనే అత్యుత్తమ డిజిటల్ పౌర సేవల వేదికగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో బుధవారం మీ-సేవ విభాగం పనితీరుపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో శాఖ అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలు, ఈ-గవర్నెన్స్ ప్రాజెక్టులు, డిజిటల్ సేవల పురోగతిని సిఎస్ సమీక్షించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆగస్టు 15 నాటికి మీ-సేవ ద్వారా అందించే సేవల పరిధిని మరింత విస్తరించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం 33 ప్రభుత్వ శాఖలకు సంబంధించిన అనేక సేవలు మీ-సేవ ద్వారా ప్రజలకు అందుబాటులో ఉన్నాయని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని సేవలను ఈ వేదికలో చేర్చేందుకు కార్యాచరణ చేపట్టాలని సూచించారు. ప్రస్తుత ఆధునిక సమాచార సాంకేతికత, కృత్రిమ మేధస్సు డేటా ఆధారిత పరిష్కారాలను మీ-సేవ వ్యవస్థతో అనుసంధానించి, ఈ-గవర్నెన్స్ సేవలను ప్రజల ముంగిటకు మరింత సమర్థవంతంగా తీసుకెళ్లే విధంగా ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. పౌరులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వీలైనన్ని ఎక్కువ సేవలను పూర్తిస్థాయిలో ఆన్లైన్లో అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన, పారదర్శకమైన, సమయానుకూలమైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్న ప్రధాన కార్యదర్శి, మీ-సేవను దేశంలోనే ఆదర్శవంతమైన పౌర సేవల వేదికగా తీర్చిదిద్దేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సమావేశంలో ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దూరిశెట్టి, మీ-సేవ డైరెక్టర్ రవికిరణ్తో పాటు సంబంధిత శాఖల ఉ న్నతాధికారులు పాల్గొన్నారు.

# పేపర్ లీక్లకు పాల్పడే వారికి కఠిన శిక్షలు

## బిల్లు పాస్ కావడంతో విద్యార్థులకు అమిత్ షా అభినందనలు

**న్యూఢిల్లీ,జూలై29 :** దేశంలోని లక్షలాది మంది పరీక్షార్థుల ఆకాంక్షలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ సవరణ బిల్లు-2026'కు లోక్సభ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ చట్టం ద్వారా పోటీ పరీక్షల్లో పారదర్శకత పెరుగుతుందని, పేపర్ లీకేజీలు, నకిలీ పరీక్షలు, ఇతర అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని ఆయన పేర్కొన్నారు. నిజాయతీగా శ్రమించే విద్యార్థుల భవిష్యత్తును రక్షించడమే ఈ చట్టం ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ.. 'పరీక్షల నిర్వహణలో ఎలాంటి అక్రమాలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవన్నారు. పేపర్ లీక్లు, మోసపూరిత కార్యకలాపాలు, పరీక్షల గోప్యతను భంగం చేసే వారిపై కఠిన శిక్షలు అమలు చేస్తాం. ఈ చట్టం అమల్లోకి రావడంతో పోటీ పరీక్షలపై విద్యార్థుల్లో విశ్వాసం మరింత పెరుగుతుంది. ప్రతిభ ఆధారంగా అవకాశాలు లభించే వ్యవస్థను బలోపేతం చేయడంలో ఇది కీలక మైలురాయిగా నిలుస్తుంది. కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల ప్రయోజనాలను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటూ పరీక్షా వ్యవస్థను మరింత పారదర్శకంగా, విశ్వసనీయంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉంది' అని అన్నారు.

# లింగోజిగూడలో ఎమ్మెల్యే సుధీర్ పర్యటన

## వర్షాపునీటిలో డ్రైనేజీ కలవడంతో సమస్యలు

హైదరాబాద్,జూలై29(ఆర్ఎన్ఎ): ఎల్బీనగర్ శాసనసభ్యులు శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి లింగోజిగూడ డివిజన్ పరిధిలోని భాగ్యనగర్ కాలనీలో వర్షపు నీరు, డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు బుధవారం స్వయంగా పర్యటించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా హనుమాన్ దేవాలయం సమీపంలో వర్షపు నీటిలో డ్రైనేజీ నీరు కలిసి రోడ్డుపై నిలిచిపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో స్థానికుల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సమస్యను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ, నిల్వ నీటిని తొలగించినప్పటికీ కొద్దిసేపటికే మళ్లీ వరదనీరు చేరుతోందని ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన సుధీర్ రెడ్డి గారు సంబంధిత వాటర్ వర్క్స్ అధికారులతో ఫోన్లో మాట్లాడి, ఇంద్ర నాగేంద్ర నుంచి ఎస్బీఐ బ్యాంక్ వరకు ఉన్న ట్రంక్ లైన్లో ఎక్కడైనా చెత్తాచెదారం పేరుకుపోయిందేమో పరిశీలించాలని ఆదేశించారు.

6

# ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే రన్నింగ్..

## కొత్తగా ప్రారంభించేవారు తెలుసుకోవాల్సిన విషయాలు ఇవే..



పరుగెత్తడం శారీరక దృఢత్వాన్ని పెంచడంతోపాటు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచే అత్యంత సులభమైన వ్యాయామాల్లో ఒకటి. క్రమం తప్పకుండా పరుగెత్తడం వల్ల శరీర సహనశక్తి పెరగడమే కాకుండా, టైప్ 2 డయాబెటిస్, పక్షవాతం వంటి వ్యాధుల ప్రమాదం తగ్గే అవకాశం ఉంటుంది. అలాగే మానసిక ఒత్తిడి తగ్గి రోజంతా ఉత్సాహంగా ఉండేందుకు కూడా ఇది సహాయపడుతుంది. అయితే మొదటిసారి రన్నింగ్ ప్రారంభించేవారు కొన్ని ముఖ్యమైన విషయాలను తెలుసుకుని ముందుకు సాగితే గాయాల ప్రమాదం తగ్గి మంచి ఫలితాలు పొందవచ్చు.పరుగెత్తడం ప్రారంభించే ముందు సరైన రన్నింగ్ షూస్‌ను ఎంపిక చేసుకోవడం చాలా ముఖ్యం. ప్రతి ఒక్కరి పాదాల ఆకృతి, నడక తీరు భిన్నంగా ఉంటుంది. అందుకే రన్నింగ్‌కు అనువైన షూస్ ను నిపుణుల సలహాతో ఎంపిక చేసుకుంటే పాదాలు, చీలమండలు, మోకాళ్లపై అనవసర ఒత్తిడి పడకుండా ఉంటుంది.

### దుస్తులు, సమయం..

రన్నింగ్ సమయంలో ధరించే దుస్తులు కూడా పనితీరుపై ప్రభావం చూపుతాయి. చెమటను త్వరగా బయటకు పంపే సింథటిక్ ఫ్యాబ్రిక్‌తో తయారైన దుస్తులు ఉపయోగించడం మంచిది. పూర్తిగా కాటన్‌తో తయారైన దుస్తులు చెమటను నిల్వ ఉంచి చర్మం చికాకు, వాపులు వంటి సమస్యలకు కారణమయ్యే అవకాశం ఉంటుంది. ప్రారంభంలోనే ఒక స్పష్టమైన ప్రణాళికను రూపొందించుకోవాలి. మొదట ఒక నిమిషం పరుగెత్తి, ఐదు నిమిషాలు నడిచే విధానంతో ప్రారంభించడం ఉత్తమం. క్రమంగా శరీరం అలవాటు పడిన తర్వాత పరుగెత్తే సమయాన్ని పెంచుకోవచ్చు. ముఖ్యంగా రూపొందించుకున్న ప్రణాళికను క్రమం తప్పకుండా పాటించడం విజయానికి కీలకం. మొదటి రోజే ఎక్కువ దూరం లేదా ఎక్కువ సమయం పరుగెత్తేందుకు ప్రయత్నించకూడదు. చిన్న చిన్న వ్యవధులతో ప్రారంభించి, తర్వాత క్రమంగా దూరాన్ని, వేగాన్ని పెంచుకోవాలి. చాలా వేగంగా ప్రారంభించడం వల్ల మోకాళ్లు, చీలమండలపై ఒత్తిడి పెరిగి గాయాలకు అయ్యే ప్రమాదం ఉంటుంది.

### తగినంత నీరు అవసరం..

రన్నింగ్ చేసే ముందు శరీరంలో తగినంత నీరు ఉండేలా చూసుకోవాలి. పరుగెత్తడానికి రెండు గంటల ముందు కనీసం అర లీటర్ నీరు తాగడం మంచిది. ఎక్కువసేపు పరుగెత్తే సమయంలో కూడా అవసరాన్ని బట్టి నీరు తాగడం వల్ల డీహైడ్రేషన్ సమస్య రాకుండా ఉంటుంది. పరుగెత్తే ముందు వార్మప్ చేయడం తప్పనిసరి. ఐదు నిమిషాలు నడవడం లేదా తేలికపాటి స్ట్రెచింగ్, వార్మప్ వ్యాయామాలు చేయడం ద్వారా కండరాలు సడలిపోతాయి. దీంతో గాయాల ప్రమాదం తగ్గి శరీరం పరుగుకు సిద్ధమవుతుంది. రన్నింగ్‌తోపాటు విశ్రాంతి కూడా అంతే అవసరం. వ్యాయామం చేసిన తర్వాత కండరాలు కోలుకోవడానికి శరీరానికి సమయం ఇవ్వాలి. ప్రారంభ దశలో ఒక రోజు పరుగెత్తి, మరుసటి రోజు విశ్రాంతి తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

### ఇతర వ్యాయామాలు కూడా చేస్తే..

రన్నింగ్‌తో పాటు ఇతర వ్యాయామాలు కూడా చేయడం ఉపయోగకరం. సైక్లింగ్, ఈత, యోగా లేదా ఇతర క్రీడల్లో పాల్గొనడం వల్ల శరీర సమతుల్యత మెరుగుపడుతుంది. అలాగే ఒకే రకమైన వ్యాయామం వల్ల కండరాలపై పడే ఒత్తిడి కూడా తగ్గుతుంది. కొన్ని రోజులు అలసటగా అనిపించినా లేదా బద్ధకంగా ఉన్నా రన్నింగ్‌ను పూర్తిగా మానేయకూడదు. ఒక రోజు వాయిదా వేయడం అలవాటై, తర్వాత పూర్తిగా ఆపివేసే పరిస్థితి రావచ్చు. అందుకే క్రమశిక్షణతో వ్యాయామాన్ని కొనసాగించడం చాలా ముఖ్యం. ఎప్పుడూ ఒకే విధంగా పరుగెత్తకుండా అప్పుడప్పుడు మార్పులు చేసుకోవాలి. కొన్నిసార్లు స్ప్రింట్లు, మరికొన్నిసార్లు నెమ్మదిగా జాగింగ్ చేయడం మంచిది. అలాగే ప్రతిరోజూ ఒకే ప్రదేశంలో కాకుండా పార్కులు, కొండ ప్రాంతాలు వంటి కొత్త ప్రదేశాల్లో పరుగెత్తడం వల్ల ఆసక్తి పెరగడంతోపాటు సహనశక్తి, కండరాల బలం కూడా మెరుగుపడుతుందని నిపుణులు సూచిస్తున్నారు.

# పసుపు తెలుపు రంగులోనూ ఉంటుందని మీకు తెలుసా..

## దాంతో ఎలాంటి లాభాలు కలుగుతాయంటే..?



తెల్ల పసుపు (వైట్ టర్మరిక్) లేదా జెడోయరీ భారతీయులకు పెద్దగా పరిచయం లేని అరుదైన సుగంధ ద్రవ్యం. మన దేశంలో ఎక్కువగా పసుపు రంగు పసుపును పండిస్తారు. అందువల్ల తెల్ల పసుపు చాలా తక్కువగా కనిపిస్తుంది. ఇది అల్లంలా కనిపించినప్పటికీ, ప్రత్యేకమైన ఔషధ గుణాలు కలిగిన దుంప. శాస్త్రీయంగా దీనిని కుర్కుమా జెడోయారియా (Curcuma zedoaria) అని పిలుస్తారు. కొన్ని భారతీయ భాషల్లో దీనిని అంబా పసుపు అని కూడా అంటారు. మామిడి, పసుపు కలిసినట్లుగా ఉండే సువాసన దీని ప్రత్యేకత. తెల్ల పసుపు బయటకు గోధుమరంగు తొక్కతో, లోపల నారింజ లేదా లేత పసుపు రంగులో గట్టి దుంపలా ఉంటుంది. అల్లంలా కనిపించినప్పటికీ, ఇది పసుపు కుటుంబానికి చెందిన మొక్క. సాధారణంగా పొడి రూపంలో, ఎండబెట్టిన ముక్కలుగా లేదా తాజాగా మార్కెట్‌లో లభిస్తుంది. భారతీయ వంటల్లో తెల్ల పసుపును తాజాగా వాడటమే కాకుండా ఊరగాయల తయారీలో కూడా ఉపయోగిస్తారు. ఇండోనేషియా వంటి దేశాల్లో దీనిని ఎండబెట్టి కరివేపాకు పొడులు, ముఖ్యంగా సముద్ర ఆహార కూరల్లో మసాలాగా ఉపయోగిస్తారు.

### యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ మైక్రోబియల్ గుణాలు..

తెల్ల పసుపులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ (వాపులను తగ్గించే), యాంటీ మైక్రోబియల్ (సూక్ష్మక్రిములను నిరోధించే) గుణాలు ఉంటాయి. అందువల్ల జీర్ణకోశం, శ్వాసకోశానికి సంబంధించిన కొన్ని సమస్యలను తగ్గించడంలో ఇది సహాయపడుతుందని నిపుణులు సూచిస్తున్నారు. జీర్ణక్రియ సరిగా లేకపోవడం, గ్యాస్, అజీర్ణం, మలబద్ధకం వంటి జీర్ణ సమస్యలను తగ్గించడంలో తెల్ల పసుపు ఉపయోగపడుతుంది. జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపరచడంలో ఇది సహాయకారిగా ఉంటుంది. తెల్ల పసుపులో ఉండే వాపు నిరోధక గుణాలు కీళ్ల వాపు, ఆర్థరైటిస్ వంటి సమస్యలతో బాధపడేవారికి కొంత ఉపశమనం కలిగిస్తాయి. అలాగే చిన్న గాయాలు, కొన్ని చర్మ సమస్యల నుంచి కోలుకోవడంలో కూడా ఇది ఉపయోగపడుతుంది. ఇందులో ఉండే కుర్కుమెనోల్ అనే సమ్మేళనం నొప్పిని తగ్గించడంలో సహాయపడుతుందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి.

### యాంటీ ఆక్సిడెంట్లు అధికం..

ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు శరీర కణాలను దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్ ప్రభావాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. అలాగే ఇందులో ఉండే కుర్కుమిన్ వంటి సమ్మేళనాలు అలెర్జీ ప్రతిచర్యలను ప్రేరేపించే కొన్ని రసాయనాల విడుదలను తగ్గించడంలో కూడా కీలక పాత్ర పోషిస్తాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. శ్వాసకోశ ఆరోగ్యానికి కూడా తెల్ల పసుపు ఉపయోగకరంగా ఉంటుందని చెబుతున్నారు. ఊపిరితిత్తుల్లో కఫం, శ్లేష్మం పేరుకుపోవడం వల్ల ముక్కు మూసుకుపోవడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, దగ్గు, జలుబు, ఆస్తమా వంటి సమస్యలు తలెత్తితే, తెల్ల పసుపులోని కొన్ని గుణాలు ఈ సమస్యలను తగ్గించడంలో తోడ్పడతాయని నిపుణులు చెబుతున్నారు. అయితే తెల్ల పసుపుపై జరిగిన పరిశోధనలు ఇంకా పరిమితంగానే ఉన్నాయి. కాబట్టి దీనిని ఆరోగ్య ప్రయోజనాల కోసం అధికంగా తీసుకునే ముందు వైద్యులు లేదా పోషకాహార నిపుణుల సలహా తీసుకోవడం మంచిది. సమతుల్య ఆహారంలో భాగంగా ఊరగాయలు, టీ లేదా కూరల్లో పరిమిత మోతాదులో చేర్చుకోవడం ద్వారా దీని రుచి, పోషక ప్రయోజనాలను పొందవచ్చు.

# అసలు ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అంటే ఏమిటి.. వీటి వల్ల ఎలాంటి లాభాలు కలుగుతాయి, వేటిని తీసుకోవాలి..




ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు శరీరానికి అత్యంత అవసరమైన ఆరోగ్యకరమైన కొవ్వులలో ఒకటి. ఇవి మెదడు పనితీరు, గుండె ఆరోగ్యం, శరీర కణాల పనితీరుకు కీలక పాత్ర పోషిస్తాయి. అయితే శరీరం ఈ ముఖ్యమైన కొవ్వులను స్వయంగా తయారు చేసుకోలేదు. అందుకే ఆహారం ద్వారా తప్పనిసరిగా తీసుకోవాలి. సమతుల్య ఆహారంలో ఒమెగా 3 సమృద్ధిగా ఉండే పదార్థాలను చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. ఒమెగా3 ఫ్యాటీ యాసిడ్లు శరీరంలో వాపులను తగ్గించడంలో సహాయపడతాయి. అలాగే గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా ఇవి కీలక పాత్ర పోషిస్తాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఇవి మెదడు ఆరోగ్యానికి కూడా ఎంతో ఉపయోగపడతాయి. అందుకే రోజువారీ ఆహారంలో ఒమెగా 3 అధికంగా ఉండే ఆహారాలను చేర్చాలని నిపుణులు సూచిస్తున్నారు.

### చేపలు, చియా విత్తనాలు..

సాల్మన్ చేప ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లకు అత్యుత్తమ వనరులలో ఒకటి. ఇందులో ఒమెగా 3తోపాటు ప్రోటీన్, పొటాషియం, సెలీనియం వంటి ముఖ్యమైన పోషకాలు కూడా సమృద్ధిగా ఉంటాయి. క్రమం తప్పకుండా చేపలు తినేవారికి ఇది మంచి ఎంపికగా నిలుస్తుంది. చియా గింజలు కూడా ఒమెగా 3కి అద్భుతమైన వనరు. వీటిని స్మూతీలు, మిల్క్‌షేక్‌లు, పెరుగు లేదా ఓట్స్‌లో కలిపి తీసుకోవచ్చు. అలాగే ధాన్యాలకు ప్రత్యామ్నాయంగా కూడా వీటిని ఉపయోగించవచ్చు. చిన్న పరిమాణంలోనే ఎక్కువ పోషకాలు అందించే గింజలలో చియా గింజలు ముఖ్యమైనవి. వాల్‌నట్స్‌లో ఒమెగా 3తో పాటు యాంటీ ఆక్సిడెంట్లు, ఖనిజ లవణాలు సమృద్ధిగా ఉంటాయి. వీటిని ఆరోగ్యకరమైన స్నాక్‌గా తీసుకోవచ్చు. రోజూ కొద్దిపాటి వాల్‌నట్స్ తినడం వల్ల గుండె ఆరోగ్యానికి మేలు కలగడమే కాకుండా శరీరానికి అవసరమైన మంచి కొవ్వులు కూడా అందుతాయి.

### అవిసె గింజలు, సోయాబీన్స్..

అవిసె గింజలు (ఫ్లాక్స్‌సీడ్స్) సూపర్‌ఫుడ్‌గా గుర్తింపు పొందాయి. వీటిలో ఒమెగా 3తో పాటు ఫైబర్, ఇతర ముఖ్యమైన పోషకాలు కూడా ఉంటాయి. ఇవి ఆకలిని నియంత్రించడంలో, తీపి పదార్థాలపై కోరికను తగ్గించడంలో, బరువు నియంత్రణకు సహాయపడటంలో ఉపయోగపడతాయి. వీటిని పొడి చేసి చపాతీ పిండి, పెరుగు లేదా స్మూతీల్లో కలిపి తీసుకోవచ్చు. సోయాబీన్స్ కూడా ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లకు మంచి వనరు. ముఖ్యంగా ఇందులో ఉండే ఆల్ఫా-లినోలెనిక్ యాసిడ్ గుండె ఆరోగ్యాన్ని కాపాడటానికి తోడ్పడుతుంది. సోయాబీన్స్‌ను వివిధ వంటకాల రూపంలో ఆహారంలో చేర్చుకోవచ్చు. ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్ల లోపం వల్ల చర్మం పొడిబారడం, మూడ్ మార్పులు, జ్ఞాపకశక్తి తగ్గడం, అలసట వంటి సమస్యలు కనిపించే అవకాశం ఉంటుంది. దీర్ఘకాలికంగా లోపం కొనసాగితే గుండె ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉంటుంది. అందువల్ల చియా గింజలు, వాల్‌నట్స్, అవిసె గింజలు, సోయాబీన్స్, సాల్మన్ వంటి ఒమెగా 3 అధికంగా ఉండే ఆహారాలను రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన ఈ ముఖ్యమైన పోషకాన్ని పొందడంతోపాటు మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చని ఆరోగ్య నిపుణులు తెలియజేస్తున్నారు.

# ఉదయం అల్పాహారంలో పాలు లేదా నారింజ రసం.. ఏది ఉత్తమ ప్రయోజనాలను ఇస్తుంది..?



పొద్దున్నే అల్పాహారం రోజంతా శరీరానికి శక్తిని అందించే అత్యంత ముఖ్యమైన భోజనం. రాత్రంతా ఉపవాసం చేసిన తర్వాత శరీరానికి పోషకాలు, శక్తిని అందించే ఆహారం అవసరం. అల్పాహారంలో పాలు తాగాలా? లేక నారింజ రసం తాగాలా? అనే సందేహం చాలా మందికి ఉంటుంది. ఈ రెండింటికీ ప్రత్యేకమైన పోషక విలువలు ఉన్నప్పటికీ, ఆరోగ్యపరంగా కొన్ని లాభాలు, నష్టాలు కూడా ఉన్నాయి. పాలను అల్పాహారంలో తీసుకోవడం వల్ల శరీరానికి మంచి నాణ్యమైన ప్రోటీన్ అందుతుంది. ఒక గ్లాస్ పాలలో రోజువారీ అవసరమైన ప్రోటీన్‌లో సుమారు 20 శాతం వరకు లభిస్తుంది. ఈ ప్రోటీన్ ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలిగించి మధ్య మధ్యలో చిరుతిళ్లు తినాలనే కోరికను తగ్గించడంలో సహాయపడుతుంది. దీంతో మధ్యాహ్న భోజన సమయంలో అతిగా తినే అవకాశం కూడా తగ్గుతుంది. అంతేకాకుండా పాలలో ఉండే కాల్షియం శరీర బరువును నియంత్రించడంలో సహాయపడే కొన్ని హార్మోన్ల పనితీరుకు తోడ్పడుతుంది.

### పాలను తాగితే ఏం జరుగుతుంది..

అయితే పాలకు కొన్ని ప్రతికూల అంశాలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా పూర్తి కొవ్వు (ఫుల్ ఫ్యాట్) ఉన్న పాలలో శాచురేటెడ్ ఫ్యాట్ ఎక్కువగా ఉంటుంది. దీన్ని అధికంగా తీసుకోవడం వల్ల గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదం పెరిగే అవకాశం ఉంటుందని కొన్ని పరిశోధనలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా మధుమేహం లేదా ఊబకాయం ఉన్నవారు పాల రకాన్ని ఎంపిక చేసుకునేటప్పుడు జాగ్రత్త వహించాలి. నారింజ రసం కూడా అల్పాహారంలో చాలామంది ఇష్టంగా తీసుకునే పానీయం. ఒక గ్లాస్ నారింజ రసం ద్వారా శరీరానికి రోజుకు అవసరమైన విటమిన్ సి దాదాపు పూర్తిగా అందుతుంది. విటమిన్ సి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేసి చర్మాన్ని సూర్యకిరణాల వల్ల కలిగే నష్టాల నుంచి రక్షించడంలో సహాయపడుతుంది. అలాగే వాతావరణ కాలుష్యం వల్ల మెదడుపై పడే ప్రతికూల ప్రభావాలను తగ్గించడంలో కూడా ఇది ఉపయోగపడుతుందని పరిశోధనలు సూచిస్తున్నాయి.

### నారింజ రసం సేవిస్తే..

అయితే నారింజ రసాన్ని తరచూ లేదా ఎక్కువసేపు కొద్దికొద్దిగా తాగడం వల్ల దంతాల పైపొర (ఎనామెల్) దెబ్బతినే అవకాశం ఉంటుంది. అలాగే పండ్ల రసాల్లో సహజ చక్కెరలు ఎక్కువగా ఉండటం వల్ల బరువు తగ్గాలని ప్రయత్నించే వారికి ఇవి పరిమిత మోతాదులోనే మంచివి. అందుకే పండ్లను నేరుగా తినడం, రసాన్ని మాత్రం అప్పుడప్పుడు మాత్రమే తీసుకోవడం ఉత్తమం. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. అల్పాహారంలో పండ్ల రసాల కంటే పాలు మెరుగైన ఎంపికగా పరిగణించవచ్చు. ముఖ్యంగా సేంద్రియ (ఆర్గానిక్) పాలు తీసుకుంటే విటమిన్ ఇ, ఒమెగా 3 కొవ్వు ఆమ్లాలు కొంత ఎక్కువగా లభించే అవకాశం ఉంటుంది. అదే సమయంలో నారింజ రసాన్ని పూర్తిగా మానేయాల్సిన అవసరం లేదు. అయితే దానిని కొద్దికొద్దిగా ఎక్కువసేపు తాగకుండా, ఒకేసారి తాగడం వల్ల దంతాలపై ఆమ్ల ప్రభావం తగ్గుతుంది. అలాగే సమతుల్యమైన అల్పాహారంతోపాటు తీసుకుంటే దాని పోషక ప్రయోజనాలను కూడా పొందవచ్చు.



# ఐపీఎల్‌లో అత్యంత విలువైన ఫ్రాంచైజీగా ఆర్సీబీ

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ప్రపంచంలోనే అత్యంత విలువైన క్రీడా లీగ్‌లలో ఒకటిగా మరింత బలపడింది. హౌలిహాన్ లోకే విడుదల చేసిన 2026 ఐపీఎల్ బ్రాండ్ వాల్యుయేషన్ స్టడీ ప్రకారం లీగ్ మొత్తం వ్యాపార విలువ రూ.1,97,024.68 కోట్లకు చేరింది. గత ఏడాదితో పోలిస్తే ఇది 11.4 శాతం పెరిగింది. లీగ్ బ్రాండ్ విలువ కూడా రూ.41,106 కోట్లకు చేరి 10.3 శాతం వృద్ధి నమోదు చేసింది. బ్రాండ్ విలువలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) సుమారు రూ.2,987 కోట్లతో అగ్రస్థానంలో నిలిచింది. రూ.3 వేల కోట్ల మార్కుకు చేరువైన తొలి క్రికెట్ ఫ్రాంచైజీగా చరిత్ర సృష్టించింది. ముంబై ఇండియన్స్ దాదాపు రూ.2,528 కోట్లతో రెండో స్థానంలో నిలవగా, కోల్‌కతా నైట్‌రైడర్స్ సుమారు రూ.2,346 కోట్లతో మూడో స్థానం దక్కించుకుంది. చెన్నై సూపర్ కింగ్స్ రూ.2,336 కోట్లతో నాలుగో స్థానానికి పరిమితమైంది. మిగిలిన జట్లలో సన్‌రైజర్స్ హైదరాబాద్ సుమారు రూ.1,608 కోట్లతో ఐదో స్థానంలో నిలిచింది. రాజస్థాన్ రాయల్స్ దాదాపు రూ.1,541 కోట్లతో ఆరో స్థానం దక్కించుకుంది. పంజాబ్ కింగ్స్ రూ.1,513 కోట్లతో ఏడు, గుజరాత్ టైటాన్స్ సుమారు రూ.1,503 కోట్లతో ఎనిమిదో స్థానాల్లో నిలిచాయి. ఢిల్లీ క్యాపిటల్స్ దాదాపు రూ.1,494 కోట్లతో తొమ్మిది, లక్నో సూపర్ జెయింట్స్ సుమారు రూ.1,168 కోట్లతో పదో స్థానంలో నిలిచాయి. 2026లో ఫ్రాంచైజీల యాజమాన్యంలోనూ కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. బ్లాక్‌స్టోన్, బోల్ట్ వెంచర్స్, ఆదిత్య బిర్లా గ్రూప్, టైమ్స్ ఆఫ్ ఇండియా గ్రూప్‌తో కూడిన కన్సార్టియం ఆర్సీబీని సుమారు రూ.17,042 కోట్ల విలువకు కొనుగోలు చేసింది. మరోవైపు మిట్టల్ కుటుంబం, అదర్ పూనావాలా కలిసి రాజస్థాన్ రాయల్స్‌ను సుమారు రూ.15,797 కోట్ల విలువతో సొంతం చేసుకున్నారు. ఐపీఎల్‌కు ప్రపంచ పెట్టుబడిదారుల నుంచి లభిస్తున్న ఆదరణకు ఈ ఒప్పందాలు నిదర్శనమని నివేదిక పేర్కొంది.





# భారత్ ఖాతాలో మరో రెండు రజతాలు

కామన్వెల్త్ గేమ్స్ 2026లో భారత అథ్లెట్లు పతకాల జోరును కొనసాగిస్తున్నారు. లాంగ్ డిస్టెన్స్ రన్నర్ గుల్వీర్ సింగ్ నిన్న జరిగిన పురుషుల 10,000 మీటర్ల పరుగు పందెంలో చరిత్రాత్మక రజత పతకాన్ని సాధించి చరిత్ర సృష్టించాడు. ఈ విజయంతో భారత్ ఖాతాలో 12వ పతకం చేరింది. రేసు ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగింది. చివరి ల్యాప్‌లో అద్భుతమైన వేగాన్ని ప్రదర్శించిన గుల్వీర్, కేవలం 27 నిమిషాల 49.78 సెకన్లలో లక్ష్యాన్ని పూర్తి చేసి రెండో స్థానంలో నిలిచాడు. ఈ ఈవెంట్‌లో ఆస్ట్రేలియాకు చెందిన కై రాబిన్సన్ స్వర్ణం గెలుచుకోగా, డేవిడ్ ముల్లార్కీ కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నాడు. ఇదే రోజు, మహిళల 69 కేజీల వెయిట్‌లిఫ్టింగ్ విభాగంలో హర్జిందర్ కౌర్ కూడా రజత పతకాన్ని గెలుచుకొని భారత్‌కు మరో మెడల్ అందించింది. మరోవైపు బాక్సింగ్‌లోనూ భారత్‌కు పతకాల పంట పండనుంది. పురుషుల విభాగంలో జదుమణి సింగ్, మహిళల విభాగంలో ప్రియా ఘంఘాస్, ప్రీతి పవార్, లవ్లీనా బోర్గోహైన్ సెమీఫైనల్స్‌కు చేరుకున్నారు. దీంతో వీరందరికీ కనీసం కాంస్య పతకాలు ఖాయమయ్యాయి. ఈ నేపథ్యంలో భారత్ మొత్తం 16 పతకాలను ఖాయం చేసుకున్నట్లయింది.

# శ్రీలంక సిరీస్‌కు ముందు టీమిండియాలో మార్పులు..

శ్రీలంకతో జరగనున్న కీలక టెస్టు సిరీస్‌కు ముందు భారత క్రికెట్ జట్టు సహాయక సిబ్బందిలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డెస్కాటే, ఫీల్డింగ్ కోచ్ టి. దిలీప్‌ల కాంట్రాక్టులను పొడిగించకూడదని భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) నిర్ణయించింది. వీరిద్దరి నిష్క్రమణతో టీమిండియా నూతన ఫీల్డింగ్ కోచ్‌తో శ్రీలంక పర్యటనకు వెళ్లనుంది. ఈ పరిణామాలపై బీసీసీఐ కార్యదర్శి దేవాజిత్ సైకియా స్పందిస్తూ, టెన్ డెస్కాటే, దిలీప్‌ల కాంట్రాక్టు గడువు జూన్‌తోనే ముగిసిందని తెలిపారు. వారిని తొలగించారని లేదా వారు రాజీనామా చేశారని వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని, కేవలం ఒప్పంద గడువు ముగియడం వల్లే వారు తప్పుకున్నారని స్పష్టం చేశారు. కొత్త ఫీల్డింగ్ కోచ్ పదవి కోసం ఇద్దరు, ముగ్గురి పేర్లను పరిశీలిస్తున్నామని, ఒకటి రెండు రోజుల్లో తుది నిర్ణయం తీసుకుంటామని ఆయన వివరించారు. గౌతమ్ గంభీర్ ప్రధాన కోచ్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం టెన్ డెస్కాటే జట్టుతో కలిశాడు. భారత్ విజేతగా నిలిచిన టీ20 ప్రపంచకప్‌తో పాటు ఛాంపియన్స్ ట్రోఫీ వంటి టోర్నీలలో అతడు జట్టుకు సేవలందించాడు. ప్రస్తుతం డెస్కాటే ఐపీఎల్ ఫ్రాంచైజీ కోల్‌కతా నైట్ రైడర్స్‌లో కీలక బాధ్యతలు చేపట్టనున్నాడు. మరోవైపు, రాహుల్ ద్రవిడ్ హయాం నుంచి జట్టుతో కొనసాగుతున్న ఫీల్డింగ్ కోచ్ దిలీప్‌ను, ఇటీవల జట్టు ఫీల్డింగ్ ప్రమాణాలు ఆశించిన స్థాయిలో లేవన్న సమీక్షల నేపథ్యంలో పక్కనపెట్టినట్లు



తెలుస్తోంది. కొత్త ఫీల్డింగ్ కోచ్ రేసులో మాజీ ఫస్ట్-క్లాస్ క్రికెటర్ శుభదీప్ ఘోష్ పేరు బలంగా వినిపిస్తోంది. అతడికి భారత మహిళల జట్టు, ఇండియా-ఏ, అండర్-19 జట్లతో పాటు జాతీయ క్రికెట్ అకాడమీలో పనిచేసిన అపార అనుభవం ఉంది. ఆగస్టు 15 నుంచి శ్రీలంకలోని గాలే వేదికగా ప్రారంభం కానున్న టెస్టు సిరీస్, ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్ల పరంగా భారత జట్టుకు అత్యంత కీలకం.

# వన్డేల్లో గిల్, టీ20ల్లో ఇషాన్ టాప్

## 230 స్థానాలు ఎగబాకిన యంగ్ సెన్సేషన్ వైభవ్!

ఐసీసీ తాజాగా ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో భారత క్రికెటర్లు తమ ఆధిపత్యాన్ని కొనసాగించారు. భారత యువ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ వన్డే బ్యాటింగ్ చార్టుల్లో మళ్లీ నంబర్ 1 స్థానాన్ని కైవసం చేసుకోగా, 15 ఏళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీ టీ20ల్లో సంచలనం సృష్టించాడు. జింబాబ్వేతో సిరీస్‌లో అద్భుత ప్రదర్శనతో ఏకంగా 230 స్థానాలు ఎగబాకి అందరి దృష్టిని ఆకర్షించాడు. ఇటీవల హరారేలో జింబాబ్వేతో జరిగిన టీ20 సిరీస్‌ను భారత్ 3-0తో క్లీన్ స్వీప్ చేసిన సంగతి తెలిసిందే. ఈ సిరీస్‌లో అద్భుతంగా రాణించిన వైభవ్ సూర్యవంశీ, 50.33 సగటుతో 151 పరుగులు చేసి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డును అందుకున్నాడు. ఈ ప్రదర్శనతో అతను టీ20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో 230 స్థానాలు మెరుగుపరుచుకుని, తొలిసారి టాప్ 50లోకి అడుగుపెట్టి 48వ ర్యాంకులో నిలిచాడు. మరోవైపు టీ20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో భారత వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ తన నంబర్ వన్ స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. జింబాబ్వే సిరీస్‌లో 81 పరుగుల ఇన్నింగ్స్‌తో రాణించిన కిషన్, ప్రస్తుతం 910 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఇదే సిరీస్‌లో అతను తన కెరీర్ బెస్ట్ 916 పాయింట్లను కూడా అందుకున్నాడు. టీ20 బ్యాటింగ్ ఆల్-టైమ్ రేటింగ్స్‌లో అభిషేక్ శర్మ (931), డేవిడ్ మలన్ (919) తర్వాత ఇది మూడో అత్యధికం. ఇదే జాబితాలో తిలక్ వర్మ రెండు స్థానాలు మెరుగుపరుచుకుని 6వ ర్యాంకుకు, శ్రేయస్ అయ్యర్ ఏడు స్థానాలు ఎగబాకి 24వ ర్యాంకుకు చేరుకున్నారు. బౌలింగ్‌లో లెగ్ స్పిన్నర్ రవి బిష్ణోయ్ 31 స్థానాలు దూసుకెళ్లి 41వ ర్యాంకును దక్కించుకున్నాడు. ఇక, వన్డే ఫార్మాట్‌లో న్యూజిలాండ్ ఆటగాడు డారిల్ మిచెల్ అగ్రస్థానం నుంచి కిందకు జారడంతో శుభ్‌మన్ గిల్‌కు మళ్లీ నంబర్ వన్ కిరీటం దక్కింది. మిచెల్ జనవరి నుంచి అగ్రస్థానంలో ఉండగా, ఇటీవల అంతర్జాతీయ మ్యాచ్‌లకు దూరంగా ఉండటం గిల్‌కు కలిసొచ్చింది. టెస్ట్ క్రికెట్‌లోనూ పలువురు ఆటగాళ్లు తమ ర్యాంకులను మెరుగుపరుచుకున్నారు. పాకిస్థాన్‌పై అద్భుతంగా రాణించిన వెస్టిండీస్ ఆల్-రౌండర్ జస్టిన్ గ్రీవ్స్, బౌలర్ల జాబితాలో 21



స్థానాలు ఎగబాకి 48వ ర్యాంకును, ఆల్-రౌండర్ల జాబితాలో 9వ ర్యాంకును అందుకున్నాడు. పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ అజామ్ నాలుగు స్థానాలు మెరుగుపరుచుకుని టెస్ట్ బ్యాటింగ్‌లో 15వ స్థానంలో నిలిచాడు.

# 'ఇకపై పసుపు జెర్సీ ధరించను'.. అంతర్జాతీయ ఫుట్‌బాల్‌కు నేమార్ వీడ్కోలు

బ్రెజిల్ ఫుట్‌బాల్ దిగ్గజం, ఆ జట్టు ఆల్-టైమ్ టాప్ స్కోరర్ అయిన నేమార్ జూనియర్ తన అంతర్జాతీయ కెరీర్‌కు ముగింపు పలికాడు. 34 ఏళ్ల నేమార్.. 16 ఏళ్లకు పైగా సాగిన తన జాతీయ జట్టు ప్రస్థానానికి వీడ్కోలు పలుకుతున్నట్లు అధికారికంగా ప్రకటించాడు. 2026 ఫిఫా ప్రపంచకప్ తర్వాత తన భవిష్యత్తుపై నెలకొన్న ఊహాగానాలకు తెరదించుతూ ఈ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. కోపా సుడాఅమెరికానా టోర్నమెంట్‌లో భాగంగా తన క్లబ్ శాంటోస్ తరఫున ఆడిన మ్యాచ్ అనంతరం నేమార్ ఈ విషయాన్ని ధ్రువీకరించాడు. వెనిజులాకు చెందిన యూనివర్సిడాడ్ సెంట్రల్‌పై శాంటోస్ 4-2 తేడాతో విజయం సాధించిన తర్వాత అతడు మీడియాతో మాట్లాడాడు. 2026 ప్రపంచకప్‌లో రౌండ్ ఆఫ్ 16లో నార్వే చేతిలో ఓటమి పాలైన మ్యాచే బ్రెజిల్ తరఫున తనకు చివరిదని స్పష్టం చేశాడు. జాతీయ జట్టుతో తన ప్రయాణం ముగిసిందని, ఎలాంటి పశ్చాత్తాపం లేకుండా వైదొలగుతున్నానని తెలిపాడు. "జాతీయ జట్టుతో నా ప్రయాణం ముగిసింది. నేను చరిత్ర సృష్టించాను, ఎంతో సంతోషంగా ఉన్నాను. నా రక్తాన్ని, నా



జీవితాన్ని ఇచ్చాను. పసుపు జెర్సీ కోసం ఎల్లప్పుడూ పోరాడాను. కానీ, ఇకపై నేను జాతీయ జట్టుకు ఆడాలనుకోవడం లేదు" అని నేమార్ భావోద్వేగంగా వ్యాఖ్యానించాడు. ఈ ప్రకటనతో బ్రెజిల్ ఫుట్‌బాల్‌లో ఒక శకం ముగిసినట్లయింది. నేమార్ పలు ఫిఫా ప్రపంచకప్‌లు, కోపా అమెరికా టోర్నమెంట్లు, ఒలింపిక్స్‌లో దేశానికి ప్రాతినిధ్యం వహించాడు. ఇదే సమయంలో ఇటీవలి క్లబ్ మ్యాచ్ తర్వాత డ్రెస్సింగ్ రూమ్‌లో యువ సహచర ఆటగాళ్లను విమర్శించి, భయపెట్టారని వచ్చిన వార్తలను నేమార్ ఖండించాడు. "ఇలాంటి వార్తలు బాధను, విసుగును కలిగిస్తాయి. మ్యాచ్ తర్వాత నేను మాట్లాడాను. ఇంకా మెరుగ్గా ఆడాలని డిమాండ్ చేశాను. జట్టు కెప్టెన్‌గా ఆ మాత్రం చెప్పే హక్కు నాకు ఉంది" అని స్పష్టం చేశాడు. అంతర్జాతీయ ఫుట్‌బాల్ నుంచి తప్పుకున్నప్పటికీ, నేమార్ తన క్లబ్ కెరీర్‌ను శాంటోస్‌తో కొనసాగించనున్నాడు. కోపా సుడాఅమెరికానాలో తాజా విజయంతో శాంటోస్ జట్టు రౌండ్ ఆఫ్ 16కు అర్హత సాధించింది. తదుపరి రౌండ్‌లో ఈక్వెడార్‌కు చెందిన మకారా జట్టుతో తలపడనుంది.

# పెళ్లిచూపులు మూవీకి పదేళ్లు


## దర్శకుడిగా తరుణ్ భాస్కర్‌కు హిట్.. నటులుగా విజయ్ దేవరకొండ, రీతూవర్మలకు గుర్తింపు



తెలుగు సినీ పరిశ్రమలో చిన్న సినిమాగా విడుదలై సంచలన విజయాన్ని అందుకున్న 'పెళ్లిచూపులు' విడుదలై జులై 29 పదేళ్లు పూర్తి చేసుకుంది. విజయ్ దేవరకొండ, రీతూ వర్మ జంటగా నటించిన ఈ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 2016లో విడుదలై బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకోవడమే కాకుండా, తెలుగు సినిమా చరిత్రలో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. దర్శకుడిగా తరుణ్ భాస్కర్ పరిచయమైన ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత డి. సురేశ్ బాబు సమర్పణలో రాజ్ కందుకూరి, యష్ రంగినేని సంయుక్తంగా నిర్మించారు. సహజమైన కథనం, వినోదభరితమైన సంభాషణలు, కొత్త తరహా స్క్రీన్‌ప్లేతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈ సినిమా, అప్పటి వరకు పెద్దగా గుర్తింపు లేని పలువురు ప్రతిభావంతులకు కొత్త అవకాశాలు తెచ్చిపెట్టింది. 'పెళ్లిచూపులు' విజయ్ దేవరకొండ కెరీర్‌లో కీలక మలుపుగా నిలిచింది. సోలో హీరోగా ఆయనకు ఇది తొలి పెద్ద విజయం. సినిమాలో విజయ్ నటన, సహజమైన డైలాగ్ డెలివరీ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సినిమా విజయంతో వరుస అవకాశాలు అందుకున్న విజయ్, ఆ తర్వాత 'అర్జున్ రెడ్డి', 'గీత గోవిందం' వంటి విజయాలతో స్టార్ హీరోగా ఎదిగారు. ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటించిన రీతూ వర్మ తన సహజమైన నటనతో ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. ఆ తర్వాత తెలుగు, తమిళ భాషల్లో వరుస అవకాశాలు దక్కించుకుని ప్రముఖ కథానాయికగా గుర్తింపు పొందింది. ఇక దర్శకుడు తరుణ్ భాస్కర్ తొలి సినిమాతోనే తన ప్రత్యేక శైలిని నిరూపించుకున్నారు. 'పెళ్లిచూపులు' తర్వాత టాలీవుడ్‌లో క్రేజీ దర్శకుడిగా ఎదిగిన ఆయన, అనంతరం నటుడిగానూ తనదైన గుర్తింపు సంపాదించారు. బాక్సాఫీస్ దగ్గర మంచి విజయంతో పాటు విమర్శకుల ప్రశంసలు అందుకున్న 'పెళ్లిచూపులు' అనేక ప్రతిష్ఠాత్మక అవార్డులను కూడా సొంతం చేసుకుంది. ఈ చిత్రానికి రెండు జాతీయ చలనచిత్ర అవార్డులు లభించాయి. ఉత్తమ ప్రాంతీయ తెలుగు చిత్రంగా 'పెళ్లిచూపులు' జాతీయ పురస్కారం అందుకోగా, ఉత్తమ మాటల రచయితగా దర్శకుడు తరుణ్ భాస్కర్ నేషనల్ అవార్డు అందుకున్నారు. అలాగే 2016 సంవత్సరానికి గాను ఉత్తమ చిత్రం, ఉత్తమ నటి విభాగాల్లో రెండు నంది అవార్డులు కూడా ప్రకటించబడ్డాయి. ఇందులో రీతూ వర్మ ఉత్తమ నటి అవార్డుకు ఎంపికయ్యారు. అయితే ఆ సమయంలో నంది అవార్డుల ప్రదానోత్సవం జరగలేదు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన రాష్ట్ర సినీ పురస్కారాల్లో కూడా 'పెళ్లిచూపులు'కు ప్రత్యేక గుర్తింపు లభించింది. ఈ చిత్రాన్ని సెకండ్ బెస్ట్ మూవీగా ఎంపిక చేసి చిత్రబృందాన్ని సత్కరించింది. దీంతో విడుదలై పదేళ్లు పూర్తయినా 'పెళ్లిచూపులు' ప్రస్థానం ఇంకా కొనసాగుతూనే ఉందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# చకచకా స్పిరిట్ షూటింగ్ పూర్తి

## వందరోజుల్లో పూర్తి చేసేలా ప్లాన్




టాలీవుడ్ మోస్ట్ అవైటెడ్ కాంబినేషన్‌లో వస్తున్న హై-వోల్టేజ్ యాక్షన్ చిత్రం 'స్పిరిట్' గురించి ఓ ఆసక్తికరమైన వార్త ప్రస్తుతం ఫిలింనగర్ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతోంది. సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ప్యాన్-ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా షూటింగ్‌ను కేవలం 100 రోజుల్లోనే పూర్తి చేయాలని దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం ప్రభాస్ ఇతర ప్రాజెక్ట్‌ల షూటింగ్స్‌లో సమాంతరంగా పాల్గొంటున్నప్పటికీ, 'స్పిరిట్' టీమ్ మాత్రం తమ ప్లానింగ్ పక్కాగా ఉండటంతో సినిమా అనుకున్న సమయానికే పూర్తవుతుందని పూర్తి విశ్వాసంతో ఉంది. మరోవైపు ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించి సుమారు 40 శాతం షూటింగ్ పూర్తయినట్లు సమాచారం. మిగిలిన మేజర్ షెడ్యూల్స్ ఎక్కువగా హైదరాబాద్‌లోనే జరగనున్నాయి. ఇదిలావుంటే సందీప్ టీమ్ ప్లానింగ్ వలన ప్రభాస్ చేస్తున్న అత్యంత తక్కువ బడ్జెట్ సినిమా ఇదేనని తెలుస్తుంది. గత దశాబ్ద కాలంలో ప్రభాస్ చేసిన భారీ బ్జడెట్ సినిమాలతో పోలిస్తే 'స్పిరిట్' అత్యంత తక్కువ బ్జడెట్‌తో రాబోతుందని ఇప్పటికే టాక్ కూడా బయటకు పాకింది. ఇక దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తనదైన మేకింగ్ స్టైల్‌తో ఈ చిత్రాన్ని మరింత పవర్‌ఫుల్‌గా తెరకెక్కిస్తుండటంతో, బాక్సాఫీస్ వద్ద మరో సంచలనం సృష్టించడం ఖాయమని అభిమానులు ఆశిస్తున్నారు.



# రెండు భాగాలుగా అల్లు, అట్లీల రాకా మూవీ

## వేయికోట్ల బడ్జెట్‌తో ప్లాన్ చేస్తున్నట్లు ప్రచారం

టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న పాన్-వరల్డ్ ప్రాజెక్ట్ 'రాకా' సినిమాకు సంబంధించి ఓ సరికొత్త వార్త ఫిలింనగర్ సర్కిల్స్‌లో వైరల్ అవుతోంది. అనౌన్స్‌మెంట్‌తోనే భారీ అంచనాలను రేకెత్తించిన ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా సాగుతున్న సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమాకు సంబంధించి తాజాగా ఒక క్రేజీ అప్‌డేట్ బయటకు వచ్చింది. మీడియా కథనాల ప్రకారం, 'రాకా' చిత్రాన్ని మేకర్స్ సింగిల్ పార్ట్‌గా కాకుండా రెండు భారీ భాగాలుగా తెరకెక్కించాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. అంతేకాకుండా ఈ రెండు భాగాలను కలిపి ఏకంగా రూ.1000 కోట్ల భారీ బడ్జెట్‌తో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా రూపొందిస్తున్నట్లు సమాచారం. ఈ రెండు భాగాలలోనూ ఇద్దరు స్టార్ హీరోయిన్లు అలరించనున్నారు. ఒక భాగంలో అల్లు అర్జున్ సరసన బాలీవుడ్ బ్యూటీ దీపికా పదుకొణ్ నటిస్తుండగా, మరో భాగంలో టాలెంటెడ్ నటి మృణాల్ ఠాకూర్ ప్రధాన పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. ఇక కథాంశం విషయానికొస్తే, అట్లీ ఈ చిత్రాన్ని అత్యంత వైవిధ్యంగా ప్లాన్ చేశారు. ఒక పార్ట్‌ను పూర్తిగా హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్ మరియు ఫాంటసీ ఎలిమెంట్స్‌తో తెరకెక్కిస్తుండగా, మరో పార్ట్‌ను పూర్తిగా భిన్నమైన ఫ్యూచరిస్టిక్ ప్రపంచంలో నడిచేలా రూపొందిస్తున్నారట. ఇందులో హిస్టారికల్ నేపథ్యంలో వచ్చే భాగంలో దీపికా పదుకొణ్ నటిస్తుందని తెలుస్తోంది. వీటితో పాటు ఈ చిత్రంలో బాలీవుడ్ బాద్షా షారుఖ్ ఖాన్ ఒక ప్రత్యేక అతిథి పాత్రలో కనిపించనున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఇప్పటికే అట్లీ దర్శకత్వంలో షారుఖ్ నటించిన 'జవాన్' బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం సాధించడంతో, ఈ చిత్రంలోనూ ఆయన నటిస్తే సినిమా స్థాయి మరింత పెరుగుతుందని అభిమానులు భావిస్తున్నారు.



# 8న గ్రాండ్‌గా టాక్సిక్ ట్రైలర్ లాంచ్ ప్లాన్

యశ్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం 'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్‌అప్స్'. ఈ సినిమా నుంచి భారీ అప్‌డేట్ సిద్ధమైంది. 'టాక్సిక్' చిత్రబృందం ఆగస్టు 8న బెంగళూరులో గ్రాండ్‌గా ట్రైలర్ లాంచ్‌ను ప్లాన్ చేస్తోంది. ట్రైలర్ లాంచ్‌కి ముందు ప్రత్యేక మీడియా సమావేశం ఏర్పాటు చేసి దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ సినిమాకు సంబంధించిన ఆసక్తికర విషయాలు పంచుకోనున్నారు. యశ్‌తో పాటు ఐదుగురు హీరోయిన్లు హాజరుకానున్నారు. దేశవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించేలా ఈ ఈవెంట్‌ను నిర్వహించాలని నిర్మాణ సంస్థ ఏర్పాట్లు చేస్తోంది. భారీ స్థాయిలో రానున్న ఈ చిత్రాన్ని కన్నడ, ఇంగ్లిష్ భాషల్లో ఒకేసారి చిత్రీకరించారు. ప్రపంచవ్యాప్తంగా 40కి పైగా భాషల్లో డబ్ చేసి విడుదల చేయనున్నారు. ఆగస్టు 26న 'టాక్సిక్' ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, టీజర్, పాటలు నెట్టింట వైరల్ కాగా.. ట్రైలర్‌తో సినిమా అంచనాలు రెట్టింపు చేయాలని టీమ్ భావిస్తోంది. ఈ సినిమాలో బలమైన ఎమోషన్స్ ఉన్నాయని యశ్ అన్నారు. థియేటర్‌లో అందరూ ఆశ్చర్యపోతారన్నారు. యాక్షన్ సినిమాలంటే తనకు ఎంతో ఇష్టమని.. 'టాక్సిక్'లో హాలీవుడ్ స్టంట్ కోఆర్డినేటర్ జేజే పెర్రీ రూపొందించిన యాక్షన్ సీక్వెన్సులు సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లాయని తెలిపారు. ఇందులో ఈ రాకింగ్ స్టార్‌కు జోడీగా తారా సుతారియా, నయనతార, రుక్మిణి వసంత్, కియారా అద్వాణీ, హ్యూమా ఖురేషీ మెరవనున్నారు.

# 'రామాయణం' తర్వాత మరో మైథాలజీ

సినిమా ఇండస్ట్రీలో సింప్లిసిటీకి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే ఏకైక నటి సాయి పల్లవి. గ్లామర్ పాత్రలకు దూరంగా ఉండి, నటనకు ప్రాధాన్యమున్న పాత్రలతో సౌత్ నుంచి నార్త్ వరకు అగ్ర హీరోయిన్‌గా దూసుకుపోతోంది. త్వరలో 'రామాయణం'లో సీతగా కనిపించనున్న ఈ సహజ నటి, మరో మైథాలజీ సినిమాకు కూడా ఓకే చెప్పినట్లు టాలీవుడ్‌లో ప్రచారం జరుగుతోంది. వివరాలు చూద్దాం..ఇండస్ట్రీలో చాలామంది హీరోయిన్లకు తమ వర్సటాలిటీని నిరూపించుకునే అవకాశాలు తక్కువగా వస్తుంటాయి. కానీ సాయి పల్లవి మాత్రం కథల ఎంపికలో సరికొత్త ట్రెండ్ సెట్ చేస్తోంది. ఇక మీడియం రేంజ్ హీరోల నుంచి పాన్ ఇండియా సినిమాల వరకు, నటనకు స్కోప్ ఉన్న పాత్రలనే ఎంచుకుంటూ ప్రేక్షకుల మనసుల్లో చెరగని ముద్ర వేసింది. ఇప్పుడు సౌత్ నుంచి నార్త్ వరకు బిజీ హీరోయిన్‌గా మారింది. ప్రస్తుతం ఆడియన్స్ అందరూ ఈ దీపావళికి థియేటర్లలోకి రాబోతున్న 'రామాయణం' సినిమా కోసం తీవ్ర ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ఇక ఇందులో సీతమ్మ పాత్రలో సాయి పల్లవి కనిపించబోతోంది. ఈ బాలీవుడ్ విజువల్ వండర్‌లో ఆమె పర్ఫార్మెన్స్ ఎలా ఉండబోతోందో అని దేశవ్యాప్తంగా ఉన్న సినీ అభిమానులు చాలా ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. తెలుగులో 'తండేల్' సినిమా తర్వాత సాయి పల్లవి కొత్తగా ఏ ప్రాజెక్ట్‌కూ సంతకం చేయలేదు. దీంతో ఆమె తదుపరి తెలుగు సినిమా ఏదోనని ఫ్యాన్స్‌లో ఆసక్తి పెరిగింది. అయితే తాజాగా దర్శకుడు కిషోర్ తిరుమల ఆమెకు ఒక పవర్‌ఫుల్ కథ చెప్పినట్లు తెలుస్తోంది. ఇక 'అమ్మోరు' తరహా కథాంశంతో సాగే ఒక మైథాలాజికల్ కథకు సాయి పల్లవి వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాక్ వినిపిస్తోంది.

PRINTED, PUBLISHED & OWNED By Rolla Raghunath Reddy, PRINTED at Teja Cards & Stationery (Printing & Stationery Supplyers) #78-1-26, Thunnuguntla Vari Street Lalapeta, Guntur - 522001.
EDITOR : Rolla Raghunath Reddy, #4-6-13, Library Road, Koritipadu 1st Lane, Near RCM School, Chandramoulinagar Guntur - 522007. Andhra Pradesh. E-mail: bharathprathinidhi@gmail.com Phone No: 8121214342